



ఒపిఎస్‌పై హామీ ఇచ్చే వారికే మద్దతు : యుటిఎఫ్

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : రానున్న ఎన్నికల్లో ఓపిఎస్ అమలుపై స్పష్టమైన హామీ ఇచ్చే వారికే ఉద్యోగ, ఉపాధ్యాయుల మద్దతు ఉంటుందని యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి టిఆర్.అంబేద్కర్ అన్నారు. గురువారం సాయంత్రం సంఘం జిల్లా కార్యాలయంలో దాసరి నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. తొలుత 'మన ఓటు - మన భవిష్యత్, ఓట్ ఫర్ ఒపిఎస్' పుస్తకాలను ఆవిష్కరించారు. సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు టి.అప్పారావు, జిల్లా సహాధ్యక్షులు ఎస్.ప్రభాకర్, కోశాధికారి కె.రాంబాబు, జిల్లా కార్యదర్శులు చుక్క సత్యం, రిజ్వాన్, రియాజ్, టి.జగన్ పాల్గొన్నారు.

టాటానగర్-ఎర్నాకులం ఎక్స్‌ప్రెస్ సేవలు పెంపు

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : ప్రయాణికుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని 18189/18190 టాటానగర్ - ఎర్నాకులం - టాటానగర్ ఎక్స్‌ప్రెస్ ట్రిప్పులను వారానికి రెండు సర్వీసుల నుంచి ప్రతిరోజు ఉండేలా రైల్వేశాఖ నిర్ణయం తీసుకుంది. ఈ క్రమంలో 18189 టాటానగర్-ఎర్నాకులం ఎక్స్‌ప్రెస్ డైలీ సర్వీస్ మార్చి 7 నుంచి, 18190 ఎర్నాకులం-టాటానగర్ ఎక్స్‌ప్రెస్ డైలీ సర్వీస్ మార్చి 10 నుంచి అందుబాటులోకి రానున్నాయి. ఈ ప్రత్యేక రైళ్ల సేవలను ప్రజలు వినియోగించుకోవాలని రైల్వే శాఖ సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ ఎ.కె.త్రిపాఠి గురువారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

'లైంగిక వేధింపులు ఆపండి' పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - కలెక్టరేట్ : మార్చి 4న అంతర్జాతీయ లైంగిక వేధింపుల దినోత్సవాన్ని పురస్కరించుకుని బాల వికాస ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రజల్లో అవగాహనకు ముద్రించిన 'బాలికలపై లైంగిక వేధింపులు ఆపండి' వాల్‌పోస్టర్లను మానవ హక్కుల కౌన్సిల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంత్రి శ్యాంప్రసాద్ ఆవిష్కరించారు. గురువారం రామ్‌నగర్‌లోని మానవ హక్కుల కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో బాల వికాస ఫౌండేషన్ కార్యదర్శి నరవ ప్రకాశరావు మాట్లాడుతూ 4న నగరంలోని పలు ప్రాంతాల్లో దీనిపై అవగాహన సదస్సులు నిర్వహిస్తామన్నారు. సమావేశంలో డాక్టర్ బాబ్జీ,నారాయణ్, నారాయణమ్మ పాల్గొన్నారు.

కెజిహెచ్‌లో 'స్ట్రోక్' యూనిట్ ప్రారంభం

ప్రజాశక్తి-కలెక్టరేట్: కెజిహెచ్ న్యూరాలజీ విభాగంలో గురువారం 'స్ట్రోక్' యూనిట్‌ను ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ పి.అశోక్ కుమార్, ఎఎంసి ప్రిన్సిపల్ డాక్టర్ బి.బుచ్చిరాజు ప్రారంభించారు. ఈ యూనిట్‌ను రోగులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తొలుత న్యూరాలజీ విభాగాధిపతి డాక్టర్ ఎస్.గోపి, సీనియర్ న్యూరాలజిస్ట్ డాక్టర్ కె.వెంకటేశ్వర్లు, సూర్యా ఆస్పత్రి న్యూరాలజిస్ట్ డాక్టర్ వై.ప్రభాకరరావు మాట్లాడారు.కార్యక్రమంలో సీనియర్ ప్రాక్టీసింగ్ న్యూరాలజిస్ట్ డాక్టర్ భాగ్యరేఖ, డాక్టర్ ప్రదీప్, డాక్టర్ రోహిత్, ఆర్ఎంవో డాక్టర్ లక్ష్మీతులసి, ఎడి శ్రీనివాస్, డాక్టర్ సతీష్, డాక్టర్ సుష్మా, డాక్టర్ మనోజ్, మెడిసిన్, న్యూరాలజీ, సైకియాట్రీ విభాగాల పీజీలు పాల్గొన్నారు.

బిజెపిని గద్దె దించితేనే

ఉక్కు పరిరక్షణ, విశాఖ రైల్వేజోన్ సాధ్యం

'బిజెపి కో హఠావో.. దేశ్ కో బచావో - రాజ్యాంగ పరిరక్షణ' సదస్సులో వక్తలు

ప్రజాశక్తి గ్రేటర్ విశాఖ బ్యూరో / ఎంవిపి.కాలనీ

దేశంలో బిజెపిని గద్దె దించితేనే వైజాగ్ స్టీల్‌ప్లాంట్ పరిరక్షణ, విశాఖ రైల్వే జోన్ సాధ్యమని పలువురు వక్తలు ఉద్ఘాటించారు. ఎపిలో బిజెపిని ఉద్దేశించి వ్యాఖ్యానిస్తూ బి అంటే బాబు, జె అంటే జగన్, పి అంటే పవన్ అని వ్యాఖ్యానించారు. గురువారం ఉదయం విశాఖలోని డాబాగార్డెన్స్ వద్దనున్న అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రంలో కిసాన్ సంయుక్త మోర్చా కన్వీనర్ వడ్డే శోభనాద్రీశ్వరరావు అధ్యక్షతన 'బిజెపి కో హఠావో.. దేశ్ కో బచావో' నినాదంతో రాజ్యాంగ పరిరక్షణ కోసం ఉత్తరాంధ్ర ప్రాంతీయ సదస్సు జరిగింది. కాంగ్రెస్ జాతీయ సీనియర్ నాయకులు మణిశంకర్ అయ్యర్, స్వరాజ్య పార్టీ జాతీయ నాయకులు యోగేంద్ర యాదవ్, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జెవి.సత్యనారాయణమూర్తి, జై భారత్ పార్టీ నాయకులు వివి.లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు. ముఖ్య వక్తగా హాజరైన మణిశంకర్ అయ్యర్ మాట్లాడుతూ బిజెపి దేశంలోని లౌకిక విలువలకు పాతరేస్తోందని విమర్శించారు. మోడీ ఇప్పుడు 303 నుంచి 370 సీట్లు గెలుస్తామని ధీమా వ్యక్తం చేస్తున్నారని, అందులో మూడో వంతు సీట్లు కూడా రాకుండా చూడాలని అన్నారు. స్వరాజ్య పార్టీ అధినేత యోగేంద్ర యాదవ్ మాట్లాడుతూ దేశంలో నిరుద్యోగ శాతం పెరగడంపై ఆందోళన వ్యక్తం చేశారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్రానికి అన్నింటా కేంద్ర బిజెపి ప్రభుత్వం అన్యాయం చేసిందని మండిపడ్డారు. సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జెవి.సత్యనారాయణమూర్తి మాట్లాడుతూ దేశంలో బిజెపి, రాష్ట్రంలో టిడిపి, వైసిపి, జనసేన అంతా ఒక్కటై రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేసే పనిలో పడ్డాయని ఆందోళన వ్యక్తం చేశారు. జై భారత్ నేషనల్ పార్టీ నాయకులు వివి.లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ప్రత్యేక హోదా సాధన కోసం రాష్ట్రంలోని ఎంపీలు, పార్టీల అధినేతలు కలిసి పోరాటానికి దిగాలన్నారు. మోడీ సర్కారుకు రాష్ట్రంలోని ప్రధాన పార్టీలు ఎలా దాసోహం అయ్యాయో వివరించారు. ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర కన్వీనర్ శీర రమేష్ మాట్లాడుతూ బిజెపి వంటి మతతత్వ శక్తులను దేశం నుంచి పారద్రోలాలన్నారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె.లోకనాథం మాట్లాడుతూ జై జవాన్ పేరిట ఓట్లు దండుకొని జై కిసాన్‌ను పక్కన పెట్టేసారని, నేడు వృద్ధులకు, మహిళలకు, అసంఘటిత కార్మికులకు రాష్ట్రంలో భవిష్యత్తు గ్యారంటీ లేదని, కేవలం అదానీ, అంబానీలకు మాత్రమే గ్యారెంటీ ఉందని అన్నారు. పాలకుల తీరు వల్లే రాష్ట్రంలోని సుగర్ ఫ్యాక్టరీలు మూతపడ్డాయని అన్నారు. బెల్లం రేటు పడిపోయిందని, 90 వేల ఎకరాల చెరుకు సాగు నేడు 25 వేల ఎకరాలకు పడిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. జిఒ నెంబర్ 3 ప్రకారం.. వంద శాతం ఉద్యోగాలను గిరిజనులకు ఇవ్వడం లేదన్నారు. రానున్న ఎన్నికల్లో విశాఖలో గెలిచేవారు స్టీల్‌ప్లాంట్‌ను కాపాడే వారై ఉండాలని పిలుపునిచ్చారు. ఉత్తరాంధ్ర పట్టభద్రుల నియోజకవర్గం మాజీ ఎమ్మెల్సీ ఎంవిఎస్.శర్మ మాట్లాడుతూ ఇటీవల సుప్రీంకోర్టు ఎలక్ట్రోరల్ బాండ్లపై ఇచ్చిన తీర్పు చారిత్రాత్మకమైనదని అన్నారు. నేటి ప్రభుత్వాలు ప్రజాస్వామ్యాన్ని అంతర్జాతీయ మార్కెట్లో అమ్మకానికి పెట్టినట్టు ఈ తీర్పు ద్వారా స్పష్టమైందని, రాజ్యాంగాన్ని ఇంతలా అపహాస్యం చేసిన మోడీని మళ్లీ గెలిపించడం అంటే అంతకంటే విషాదకరమైన విషయం మరొకటి ఉండదని అన్నారు. ఎఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఓబులేసు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న మోసాలను వివరించారు. భారత్ బచావో రాష్ట్ర కన్వీనర్ గూడారు సీతామహాలక్ష్మి మాట్లాడుతూ దేశంలో మహిళలకు భద్రత కరువైందని అన్నారు. కట్టుబొట్టుపై అభ్యంతరకర వ్యాఖ్యలు చేస్తున్నారని, తమ హక్కులను మనువాదులు కాలరాసేందుకు చూస్తున్నారని అన్నారు. సదస్సులో రాజ్యాంగ హక్కుల రక్షణ కమిటీ కో - కన్వీనర్ కె.విజయరావు, సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కిల్లో సురేంద్ర, విశాఖ జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడు, నాయకులు ఆర్‌కెఎస్‌వి.కుమార్, కెఎం.శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్యే మానం ఆంజనేయులు, ఉత్తరాంధ్ర అభివృద్ధి వేదిక ప్రధాన కార్యదర్శి ఎ.అజశర్మ, మహిళా సంఘాల నాయకులు సత్యవతి, విమల, కిసాన్ మోర్చా నాయకులు బి.హరినాధరావు, ఎంసిపిఐ జిల్లా కార్యదర్శి ఎం.శంకరరావు, స్టీల్‌ప్లాంట్ గుర్తింపు సంఘం అధ్యక్షులు ఆదినారాయణ, తదితరులు పాల్గొన్నారు.



సదస్సులో మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, వేదికపై పలు పార్టీల, ప్రజా సంఘాల నాయకులు



సదస్సుకు హాజరైన వందలాది మందిని ఉద్దేశించి మాట్లాడుతున్న యోగేంద్ర యాదవ్

చిరు వ్యాపారులపై జనసేన కార్పొరేటర్ మళ్లీ దాడి

- పోలీసులను ఆశ్రయించిన బాధితులు

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : జివిఎంసి 22వ వార్డు పిఠాపురం కాలనీ రోడ్డులో గురువారం తోపుడు బండ్ల వ్యాపారులపై స్థానిక కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్ దాడి చేశారు. ఈ రోడ్డులో వ్యాపారాలు చేయడానికి వీలులేదంటూ దౌర్జన్యానికి ఒడిగట్టారు. జివిఎంసి వాహనాన్ని తీసుకుని వచ్చి బండ్లు తొలిగించే ప్రయత్నం చేశారు. దీంతో చిరు వ్యాపారులంతా ఆయనకు ఎదురు తిరిగారు. ముప్పై నలభై ఏళ్లుగా ఇక్కడే వ్యాపారం చేసుకుని బతుకుతున్నామని, ఇప్పుడు ఎక్కడికి వెళ్లి, ఎలా బతకాలని ప్రశ్నించారు. ఇక్కడి నుంచి కదిలేదే లేదని ఖరాఖండిగా తేల్చిచెప్పారు. వ్యాపారులు ప్రశ్నించడంతో చిర్రెత్తిన కార్పొరేటర్ మూర్తియాదవ్ వారిపై దాడికి దిగారు. బడ్డీలను బలవంతంగా తీసేసే ప్రయత్నం చేశారు. బెదిరింపులకు దిగారు. దీంతో చిరు వ్యాపారులు స్థానిక వైసిపి నాయకులు పీతల గోవింద్‌కి ఫోన్ చేసి తమ దుకాణాలను తొలగిస్తున్నారంటూ సమాచారమిచ్చారు. వెంటనే ఆయన సంఘటనా స్థలానికి చేరుకుని జివిఎంసి శానిటరీ సూపర్ వైజర్‌ను నిలదీశారు. దుకాణాలు తొలిగించే ఆదేశాలు ఉంటే చూపాలని అడిగారు. సూపర్‌వైజర్ తమ వద్ద ఎటువంటి ఆదేశాలూ లేవని అన్నారు. కార్పొరేటర్ రమ్మంటనే వచ్చామని చెప్పి జారుకున్నారు. నెల రోజులుగా కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్ చిరు వ్యాపారులపై ఎప్పటికప్పుడు దాడులకు దిగడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఆయన గురువారం తమపై దాడికి దిగారంటూ పలువురు చిరు వ్యాపారులు ఎంవిపి.కాలనీ పోలీసులకు ఫిర్యాదు చేశారు.



జెండా ఊపి బస్సులను ప్రారంభిస్తున్న మంత్రి రోజా

సర్క్యూట్ టూరిజం బస్సులు ప్రారంభం

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : రాష్ట్రంలో ఆధ్యాత్మిక పర్యాటకాన్ని మెరుగుపరచాలనే ఉద్దేశంతో ప్రభుత్వం అందుబాటులో ఉన్న అత్యుత్తమ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి ఎప్పటికప్పుడు వివిధ చర్యలు తీసుకుంటోందని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ఆర్‌కె.రోజా పేర్కొన్నారు. నోవాటెల్ ఎదురుగానున్న బీచ్ రోడ్డులో పర్యాటక శాఖ ఏర్పాటు చేసిన 12 సర్క్యూట్ టూరిజం బస్సులను ఆమె గురువారం ఉదయం రిబ్బన్ కట్ చేసి, జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యాత్రికులకు మెరుగైన సౌకర్యాలను కల్పించడమే ధ్యేయంగా పనిచేస్తున్నామన్నారు. ప్యాకేజీలు, టూర్ల వివరాలను వెల్లడించారు. కార్యక్రమంలో శాసనమండలి సభ్యులు వరుదు కల్యాణి, కె.రవిబాబు, ఎపిటిడిసి ఛైర్మన్ డాక్టర్ ఎ.వరప్రసాద్ రెడ్డి, జెడ్‌పి ఛైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర, పర్యాటక శాఖ మేనేజింగ్ డైరెక్టర్ కె.కన్నబాబు, జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్, పర్యాటక శాఖ ప్రాంతీయ సంచాలకులు శ్రీనివాస్ పాల్గొన్నారు.

మహాసేన రాజేష్ టికెట్ రద్దు చేయండి

కలెక్టరేట్: బ్రాహ్మణులను కించపరిచిన మహాసేన రాజేష్‌కు టిడిపి ప్రకటించిన అసెంబ్లీ టికెట్‌ను తక్షణమే రద్దు చేయాలని చంద్రబాబును బ్రాహ్మణ నేతలు డిమాండ్ చేశారు. గురువారం నగరంలోని ఓ హోటల్‌లో మీడియాతో వైసిపి సీనియర్ నాయకులు వివి.వామనరావుతో కలిసి వారు మాట్లాడారు.

ఇవిఎం స్ట్రాంగ్ రూమ్ తనిఖీ

ప్రజాశక్తి -అనకాపల్లి : స్థానిక ఎస్పీ కార్యాలయ సమీపంలో భద్రపరచిన ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్స్ స్ట్రాంగ్ రూమ్ (గొడౌన్)ను గురువారం జిల్లా కలెక్టర్ రవి పట్టన్‌శెట్టి, ఎస్పీ మురళీకృష్ణతో కలసి తనిఖీ చేశారు. నెలవారి తనిఖీలో భాగంగా ఆయన ఆ ప్రాంతాన్ని, సీల్‌ను, సిసి టీవీల పుటేజ్‌లను పరిశీలించారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పి బి.విజయభాస్కర్, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు డి.రామ్మూర్తి, డిటి ఎ.రవిబాబు పాల్గొన్నారు.

వికలాంగులు డిజిటల్ టెక్నాలజీని వినియోగించుకోవాలి

ప్రజాశక్తి -అనకాపల్లి : వికలాంగులు డిజిటల్ టెక్నాలజీని వినియోగించుకోవాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమగ్ర శిక్ష సహిత విద్య పరిశీలకులు డాక్టర్ వై.నరసింహం అన్నారు. అనకాపల్లి భవిత కేంద్రాన్ని నరసింహంతో పాటు అనకాపల్లి జిల్లా సహిత విద్య సమన్వయ అధికారిణి శకుంతల గురువారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా నరసింహం మాట్లాడుతూ ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు డిజిటల్ టాబ్స్‌ని ఉపయోగించి డిజిటల్ విద్యను అందించాలన్నారు. కొంతసేపు వికలాంగు విద్యార్థులకు డిజిటల్ ట్యాబ్‌లో ఉన్న యాప్‌లను ఉపయోగించి వారికి బోధించారు. రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఉపాధ్యాయులు మహాలక్ష్మి నాయుడు, వరప్రసాద్ , భవిత కేంద్రం ప్రత్యేక ఉపాధ్యాయురాలు రమాదేవి పాల్గొన్నారు.

భూ యాజమాన్య హక్కు చట్టాన్ని రద్దు చేయాలి

ప్రజాశక్తి -అనకాపల్లి : ప్రజలకు ఇబ్బంది కలిగించే ఆంధ్రప్రదేశ్ భూ యాజమాన్య హక్కు చట్టాన్ని తక్షణమే రద్దు చేయాలని అనకాపల్లి బార్ అసోసియేషన్ డిమాండ్ చేసింది. ఈ మేరకు 69వ రోజు నిరసన దీక్షలో పాల్గొన్న అసోసియేషన్ అధ్యక్షులు శేఖర మంత్రి సాయి వెంకట లక్ష్మణరావు మాట్లాడుతూ ఈ చట్టం వల్ల గ్రామీణ చిన్న సన్నకారు రైతాంగం, మధ్యతరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటారని తెలిపారు. దీక్షలో న్యాయవాదులు జిఆర్ఎస్ కుమార్, మద్దాల గోవిందు, ఆడారి కిరణ్, జి భాస్కరరావు, ఎస్పీ నాయుడు, పెంటకోట ఆది మోహన్ బాబు, కే రామకృష్ణ, ఎంవి రెడ్డి నాయుడు పాల్గొన్నారు.

రైల్వే అండర్ పాస్ బ్రిడ్జిలకు మోక్షం

ప్రజాశక్తి-అనకాపల్లి : ఎట్టకేలకు సత్యనారాయణపురం అండర్ పాస్ రైల్వే బ్రిడ్జి, లంకెలపాలెం రైల్వే అండర్ బ్రిడ్జిలకు మోక్షం లభించిందని ఎంపీ డాక్టర్ బివి సత్యవతి తెలిపారు. గురువారం తన క్యాంపు కార్యాలయంలో ఆమె విలేకరులతో మాట్లాడుతూ మూలపేట రైల్వే అండర్ పాస్ వల్ల సుమారు నాలుగైదు గ్రామాల ప్రజలు రాకపోకలకు మార్గం సుగమం అయిందన్నారు. ప్రస్తుతం పూర్తిగా రైల్వే డిపార్ట్‌మెంట్ స్టేట్‌తో సంబంధం లేకుండా రూ.11 కోట్లుతో లంకెలపాలెం, సత్యనారాయణపురం రైల్వే అండర్ పాస్ ఆర్ యు బీలు కంప్లీట్ చేస్తున్నట్లు చెప్పారు.

ఇంటర్ విద్యార్థులకు బస్సుల కొరత లేకుండా చూడాలి

ప్రజాశక్తి-అనకాపల్లి : మార్చి ఒకటి నుంచి జరగబోయే ఇంటర్మీడియట్ పరీక్షలకు వెళ్లే విద్యార్థులు ఇబ్బందులు పడకుండా ఆర్టీసీ బస్సులను, ప్రైవేటు కాలేజీ బస్సులను అవసరం మేరకు ఉంచాలని జనసేన పార్టీ యువజన నాయకులు బుద్ధ రాజేష్, సూరిశెట్టి శ్రీను కోరారు. స్థానిక పార్టీ కార్యాలయంలో గురువారం వారు విలేకరులతో మాట్లాడుతూ అధికార పార్టీ నాయకులు, జిల్లా మంత్రులు మీటింగ్లు కోసం, ముఖ్యమంత్రి పర్యటన కోసం బస్సులను వాడకుండా ఉండాలని సూచించారు. బస్సులు లేకపోతే విద్యార్థులు సకాలానికి పరీక్షకు హాజరు కాక విద్యా సంవత్సరం నష్టపోయే అవకాశం ఉందన్నారు. ఈ పరీక్షల సీజన్లో విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని అందుబాటులో బస్సులను ఉంచాలని కోరారు.



మాట్లాడుతున్న జనసేన నేత బుద్ధ రాజేష్

ఇంటర్ పరీక్షలకు పటిష్ట బందోబస్తు

ప్రజాశక్తి -అనకాపల్లి

మార్చి ఒకటి నుంచి 20వ తేదీ వరకు నిర్వహించే ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలకు పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేసినట్టు జిల్లా ఎస్పీ కెవి.మురళీకృష్ణ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అనకాపల్లి జిల్లాలో మొత్తం 38 కేంద్రాల్లో 28,621 మంది విద్యార్థులు పరీక్ష రాస్తున్నారని తెలిపారు. విద్యార్థులు ఉదయం 8 గంటలకు పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని, 8.30 నుండి పరీక్ష కేంద్రాలకు అనుమతిస్తారని, 9 గంటలకు ఒక నిమిషం దాటినా పరీక్షకు అనుమతించేది లేదని స్పష్టం చేశారు. పరీక్ష పూర్తయ్యేంతవరకు పరీక్షా కేంద్రం నుండి బయటకు అనుమతించరని, దానిని గమనించి అందుకు తగ్గ ఏర్పాట్లు చేసుకొని రావాలన్నారు. సున్నితమైన పరీక్షా కేంద్రాల వద్ద ప్రత్యేక నిఘా కొనసాగుతుందని చెప్పారు. సెల్‌ఫోన్‌లు, క్యాలిక్యులేటర్లు, బ్లూటూత్, స్మార్ట్ వాచీలు తదితర ఎలక్ట్రానిక్ గాడ్జెట్‌లు పరీక్షా కేంద్రాలలోకి అనుమతించడం జరగదని స్పష్టం చేశారు. పరీక్షా కేంద్రాల వద్ద జెరాక్స్, ఇంటర్నెట్ షాపులు, వైఫై మూసి వేయాలని, 144 సెక్షన్ అమల్లో ఉందని చెప్పారు. విద్యార్థులు మాల్ ప్రాక్టీసెస్‌కు, చెడు ప్రవర్తనకు పాల్పడితే కఠినమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

దేవరాపల్లి : శుక్రవారం నుంచి ప్రారంభం కానున్న ఇంటర్మీడియట్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు దేవరాపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల చీఫ్ సూపరింటెండెంట్ పి.ఉమామహేశ్వరి, డిపార్ట్మెంట్ అధికారి సన్యాసిరావు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. దేవరాపల్లి కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల, తెనుగుపూడి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జూనియర్ కళాశాల, కస్తూర్బా గాంధీ బాలికల జూనియర్ కళాశాల, శారద జూనియర్ కళాశాలతో పాటు పివిసి ఒకేషనల్ కళాశాలల విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు తెలిపారు. మొదటి సంవత్సరం విద్యార్థులు 237 మంది, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 250 మంది, ప్రైవేట్ విద్యార్థులు 25 మంది పరీక్షలు రాస్తారని పేర్కొన్నారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్ష జరుగుతుందని తెలిపారు.

ఎట్టకేలకు అనకాపల్లి-అచ్యుతాపురం

రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం



రహదారి నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రమణమూర్తి రాజు

ప్రజాశక్తి- మునగపాక : అనకాపల్లి- అచ్యుతాపురం రోడ్డు నిర్మాణం చేపట్టాలని ప్రజలు, ప్రజాసంఘాలు, సిపిఎం ఎంతో కాలంగా చేసిన పోరాటం ఎట్టకేలకు ఫలించింది. ఈ రోడ్డు నిర్మాణానికి ఎలమంచిలి శాసనసభ్యులు యువి రమణమూర్తిరాజు గురువారం అనకాపల్లి బైపాస్ జంక్షన్లో భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐదు సంవత్సరాలగా భారీ వాహనాల రాకపోకల కారణంగా ఈ రోడ్డు మార్గం పూర్తిగా ధ్వంసమైందని తెలిపారు. రూ.6.50 కోట్ల విఎంఆర్‌డిఏ నిధులతో రోడ్డు నిర్మాణ పనులు చేపడుతున్నట్లు చెప్పారు. మొదటి విడతలో గుంతలు పూర్తిగా పూడ్చివేసి, అనంతరం రెండవ విడతగా పూర్తిస్థాయిలో 30 ఎంఎ, 20 ఎంఎంతో రెండు రోడ్లు వేయడం జరుగుతుందని పేర్కొన్నారు. రోడ్డు నిర్మాణం పూర్తయ్యే వరకు భారీ వాహనాలు అనకాపల్లి నుండి లంకెలపాలెం మీదుగా అచ్యుతాపురం చేరుకునేటట్లు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో డిసిసిబి మాజీ చైర్మన్ యు.సుకుమార్ వర్మ, ఎలమంచిలి మున్సిపల్ చైర్‌పర్సన్ పిల్లా రమాకుమారి, ఎంపీపీ మళ్ల జయలక్ష్మి, జడ్పిటిసి పెంటకోట స్వామి సత్యనారాయణ, వైసిపి మండల అధ్యక్షులు ఆడారి గణపతి అచ్చంనాయుడు, సిపిఎం నాయకులు ఆళ్ల మహేశ్వరరావు, శ్రీరామ్మూర్తి, బొడ్డేడ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

రహదారి విస్తరణ చేయాలని పాదయాత్ర

అచ్యుతాపురం : అనకాపల్లి నుంచి అచ్యుతాపురం వరకు రహదారి విస్తరణ చేయాలని, రోడ్డుకు డివైడర్ నిర్మించాలని, ప్రస్తుతం ఉన్న రోడ్డు రెండు అడుగులు వెడల్పు చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం రావి దేవుళ్ళు, సూరిశెట్టి రామచంద్రరావు ఇద్దరు పాదయాత్ర చేశారు. అనకాపల్లి బైపాస్ రోడ్‌లో ఉదయం ఐదు గంటలకు పాదయాత్ర ప్రారంభమై అచ్యుతాపురం వరకు సాగింది. ఈ పాదయాత్రకు ఈ మార్గంలోని అన్ని గ్రామాల్లో ప్రతి ఒక్కరు సంఘీభావం తెలిపారు.

వారపు సంత ఆశీలు వేలం పాట రూ.8.75లక్షలు

ప్రజాశక్తి-అచ్యుతాపురం : మండల కేంద్రం అచ్యుతాపురంలో ప్రతి శుక్రవారం జరిగే వారపు సంత ఆశీలు పాట వేలం పాట గురువారం పంచాయతీ కార్యాలయంలోఎంపీడీవో పి.సురేష్ కుమార్ సమక్షంలో నిర్వహించారు. వేలం పాటలో 21 మంది పాల్గొనగా, గల్లా సన్యాసినాయుడు రూ.8.75 లక్షలకు అత్యధికంగా పాడి కైవసం చేసుకున్నాడు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డి సిహెచ్ శ్రీరాములునాయుడు, గ్రామ సర్పంచ్ కె విమలాకుమారి,పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

ప్రజాశక్తి-అచ్యుతాపురం : ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ఎస్సై నారాయణరావు చెప్పారు. అచ్యుతాపురంలో గురువారం పలు వాహనాలను, రికార్డులను తనిఖీ చేశారు. ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలని సూచించారు. రికార్డులు చూపించని, హెల్మెట్ ధరించిన వారి పైన కేసులు నమోదు చేశారు.

ముత్యాలనాయుడుకు ఘన సత్కారం

ప్రజాశక్తి-సబ్బవరం : మండల విద్యాశాఖ కార్యాలయంలో మెసెంజర్‌గా 26 సంవత్సరాలు విధులు నిర్వహించిన కోటాన ముత్యాలనాయుడు గురువారం ఉద్యోగ విరమణ చేసిన సందర్భంగా స్థానిక విద్యాశాఖ కార్యాలయంలో ఆయన్ను ఎంఈఓ ఎస్ లక్ష్మణ్‌రావు, ఉపాధ్యాయ సంఘాలు, ఎంఆర్సి సిబ్బంది దుశ్శాలువ కప్పి మెమొంటోతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ముత్యాలనాయుడు మాట్లాడుతూ 26 సంవత్సరాలు సేవలు అందించిన తను ఎటువంటి రిటైర్మెంట్ బెనిఫిట్ లేకుండా ఉద్యోగ విరమణ చేయడం బాధాకరంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు హేమంత్ సుదేవ్, ఎన్.అప్పలనాయుడు, పి.తమ్మారావు, ఎం.మహేష్ కుమార్, ఆర్.రమణ ఎన్.కళాభారతి, కే.నాగమణి, ఐ.దీపిక, ఎల్.లావణ్య, బి.భూలక్ష్మి పాల్గొన్నారు.

దళారులను అరికట్టాలి

ప్రజాశక్తి- దేవరాపల్లి : దేవరాపల్లి హోల్‌సెల్ కాయగూరలు మార్కెట్‌లో దళారీ వ్యాపారులను అరికట్టాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు డి.వెంకన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం వెంకన్న స్థానిక మార్కెట్‌ను సందర్శించి, రైతులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ రెండు రోజుల క్రితం వరకు 20 కేజీలు, పైబడి ఉన్న ఒక కేటు టమాటాలు రూ.500 నుండి రూ.600 ధర ఉంటే, గురువారం రూ.200కు పడిపోయిందని తెలిపారు. అంటే కేజీ టమోటా రూ.10కు కూడా అమ్ముడుపోవడం లేదన్నారు. దళారీలు సిండికేట్‌గా ఏర్పడి రైతులను విసిగెత్తించి ఎంతో కొంతకి పట్టుకుపొండి అనే స్థాయికి వారిని తీసుకొచ్చి కారుచౌకగా కొనుగోలు చేస్తున్నారని తెలిపారు. దేవరాపల్లి కోల్డ్‌స్టోరేజీ నిర్మిస్తామని పాలకులు ఇచ్చిన హామీ నేటికీ నెరవేరలేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం, అధికారులు స్పందించి రైతులకు మద్దతు ధర వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని, దళారీలను అరికట్టాలని, కోల్డ్ స్టోరేజీని ఏర్పాటు చేయాలని వెంకన్న డిమాండ్ చేశారు.

జివిబి సేవలను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి- కశింకోట : గ్రామీణ వికాస్ బ్యాంక్ సేవలను ఖాతాదారులు సద్వినియోగం చేసుకోవాలని ఆ బ్యాంకు తాళ్లపాలెం బ్రాంచి మేనేజర్ దమయంతి ప్రసన్న అన్నారు. తాళ్లపాలెం బ్రాంచ్‌లో ఖాతాదారులతో గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రధానమంత్రి జీవిత బీమా యోజన ప్రీమియం ఏడాదికి రూ.436 కడితే రూ.2 లక్షలు ఇన్సూరెన్స్ బీమా వర్తిస్తుందని చెప్పారు. కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ బి.రవి, అకౌంట్ ఆఫీసర్ రేవతి, క్యాషియర్ లీలమాధురి పాల్గొన్నారు.

అచ్చంనాయుడు కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

ప్రజాశక్తి- చోడవరం : స్థానిక గాంధీ గ్రామంలో ఇటీవల మృతి చెందిన వైసిపి గృహ సారథి శిలపరిశెట్టి అచ్చంనాయుడు కుటుంబాన్ని స్థానిక శాసనసభ్యులు కరణం ధర్మశ్రీ గురువారం పరామర్శించారు. ఆ కుటుంబానికి తన వ్యక్తిగతంగా, పార్టీ పరంగా సహాయ సహకారాలు అందిస్తామని ధైర్యం చెప్పారు. కార్యక్రమంలో గాంధీ గ్రామ సర్పంచ్ గాడి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

2న పెట్రోలియం వర్సిటీకి శంకుస్థాపన

ప్రజాశక్తి- సబ్బవరం : మండలం వంగలి గ్రామంలో ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ పెట్రోలియం అండ్ ఎనర్జీ (పెట్రోలియం యూనివర్సిటీ) నిర్మాణానికి ఈ నెల 2న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేతుల మీదుగా వర్చువల్‌గా శంకుస్థాపన చేస్తున్నట్లు ఐఐపిఈ డైరెక్టర్ ప్రొఫెసర్ శాలివాహన్ ఒక ప్రకటనలో తెలిపారు.

చేపలు చెరువుల యజమానులకు నోటీసులు జారీ

ప్రజాశక్తి-దేవరాపల్లి : మండలంలోని 11 గ్రామాల్లోని 47 చేపల చెరువుల యజమానులకు నోటీసులు ఇచ్చినట్లు మత్స్య శాఖ ఎఫ్‌డిఓ టి.నాగమణి తెలిపారు. ఈ మేరకు గురువారం మండలంలోని పలు చేపల చెరువులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అనుమతులు లేకుండా అడ్డగోలుగా చేపల చెరువులను తవ్వించి, ఫంగస్, జెల్లా, క్యాట్ ఫిష్ మొదలగు రకాలు చేప పిల్లలను పెంపకం చేపట్టకూడదని స్పష్టం చేశారు. చేపల పెంపకానికి మాంసం వ్యర్థాలు వాడకూడదన్నారు. చెరువులకు తక్షణమే అనుమతులు పొందాలని సూచించారు. ఆమె వెంట ఆర్‌ఐ ఎన్.సతీష్, వీఆర్వో కె.జగదీష్, నూకరాజు, సచివాలయం మత్స్యశాఖ అధికారి కీర్తి, ఉన్నారు.

పలు కార్యక్రమాల్లో పాల్గొన్న భరత్‌కుమార్

ప్రజాశక్తి-అనకాపల్లి, కశింకోట : వైసిపి అనకాపల్లి నియోజకవర్గ సమన్వయకర్త మలసాల భరత్ కుమార్ గురువారం అనకాపల్లి, కశింకోట మండలాల్లో కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనకాపల్లి మండలం కెఎన్ఆర్ పేటలో వైసిపి కార్యకర్తల పరిచయ కార్యక్రమం నిర్వహించారు. కూండ్రం, కసింకోట, కన్నూరుపాలెం, పరవాడ పాలెం, గవరపాలెంలో వివిధ వివాహ మహోత్సవాల్లో పాల్గొని నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేశారు. కసింకోట మండలం తేగడలో శ్రీదుర్గాలమ్మ తల్లి పండుగ మహోత్సవం పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో కొణతాల మురళీకృష్ణ, గొల్లవిల్లి శ్రీనివాసరావు, మలసాల కిషోర్, పెద్దిశెట్టి గోవింద్, మలసాల కుమార్ రాజా పాల్గొన్నారు.

విమ్స్‌లో నేడు ఉచిత న్యూరో వైద్యశిబిరం

ప్రజాశక్తి - ఆరిలోవ : విశాఖ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (విమ్స్)లో శుక్రవారం న్యూరో వైద్య శిబిరాన్ని ఏర్పాటుచేస్తున్నట్లు డైరెక్టర్ డాక్టర్ కె.రాంబాబు తెలిపారు. ఈ శిబిరంలో బ్రెయిన్ స్ట్రోక్, నరాల సమస్యలు, కండరాల సమస్యలు, తలనొప్పి, పక్షవాతం, నడుము నొప్పి, చిన్నపిల్లలకు మానసిక వైకల్యం తదితరాలకు వైద్య పరీక్షలు చేయనున్నట్లు తెలిపారు. అవసరమైన వారికి ఉచితంగా వైద్య పరీక్షలు చేయడంతో పాటు మందులు కూడా అందజేయనున్నట్లు పేర్కొన్నారు. న్యూరో మెడిసిన్‌కు సంబంధించిన చికిత్సలు ఉచితంగా చేయనున్నట్లు పేర్కొన్నారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ఓపి బ్లాక్‌లో ఈ వైద్య సేవలు అందించనున్నట్లు వివరించారు. ప్రజలు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ముఖ్యంగా బ్రెయిన్ స్ట్రోక్ నిర్ధారించేందుకు ఇఇజి, అవసరమైన వారికి సిటీ స్కాన్‌ను ఉచితంగా చేయనున్నట్లు పేర్కొన్నారు. అవసరమైన రక్త పరీక్షలు, వైద్య పరీక్షలు ఉచితంగా చేస్తున్నట్లు తెలిపారు.

80 మంది విద్యార్థులకు వైద్య పరీక్షలు

ప్రజాశక్తి -తగరపువలస : భీమిలి మండలం అన్నవరం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో చిప్పాడ దివీస్ ఆధ్వర్యాన గురువారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో 80 మంది విద్యార్థులకు వైద్యులు వైద్య పరీక్షలు చేశారు. మందులు పంపిణీ చేశారు. భీమిలి సిహెచ్‌సి వైద్యులు వై.డి.కళ్యాణ్ వైద్య సేవలందించారు. అన్నవరం, పైడిపేట మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలల విద్యార్థులకు ఆరోగ్య సంరక్షణకు సంబంధించిన పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో అన్నవరం సర్పంచ్ మేరుగు సంతోషికుమారి, సిఎస్ఆర్ మేనేజర్ డి.సురేష్‌కుమార్, ప్రతినిధులు శ్రీనివాస్, నరసింహ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉచిత దంత వైద్య శిబిరం

ప్రజాశక్తి -తగరపువలస : స్థానిక సంగివలస, అనిల్ నీరుకొండ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డెంటల్ సైన్సెస్ ఆధ్వర్యాన గురువారం కొత్తపేట జ్యూట్ కార్మికవాడలో ఉచిత దంత వైద్యశిబిరం నిర్వహించారు. దంత వైద్య నిపుణులు శ్రీ సత్య నేతృత్వంలో పలువురికి దంత సంబంధిత పరీక్షలు చేసి, దంత సంరక్షణకు సూచనలిచ్చారు. వైద్య పరీక్షలు చేసిన వారిలో వైద్యులు నయన, తరుణ్, లావణ్య, ఆయేషా ఉన్నారు.



రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న కార్పొరేటర్ కొండబాబు

రోడ్డు పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి -భీమునిపట్నం : జివిఎంసి నాలుగో వార్డు పరిధి మంగమారిపేట టానిష్క్ కాలనీలో రూ.20 లక్షలతో నిర్మించనున్న సిమెంట్ రోడ్డు పనులకు కార్పొరేటర్ దౌలపల్లి కొండబాబు గురువారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు వైసిపి నాయకులు పాల్గొన్నారు.

నిడిగట్టులోని జివిఎంసి ప్రాథమిక పాఠశాల భవన మరమ్మతు పనులను కార్పొరేటర్ కొండబాబు పరిశీలించారు. పలువురు వైసిపి నాయకులు పాల్గొన్నారు.

నేటి నుంచి చిన్న, మధ్య తరహా పరిశ్రమల గుర్తింపు

ప్రజాశక్తి - పద్మనాభం : మండలంలోని 22 గ్రామపంచాయతీల్లో సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల సర్వే మార్చి 1 నుంచి 20వ తేదీ వరకు గ్రామ సచివాలయాల ఇంజినీరింగ్ అసిస్టెంట్ల ద్వారా నిర్వహించనున్నట్లు ఎంపిడిఒ బి.శైలజ గురువారం తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఇంజినీరింగ్ అసిస్టెంట్లకు సూచించారు.

ఏయూకు రెండు అంతర్జాతీయ పేటెంట్‌లు

ప్రజాశక్తి-విశాఖపట్నం : ఆంధ్రవిశ్వవిద్యాలయానికి రెండు అంతర్జాతీయ పేటెంట్‌లు లభించాయి. ఆంధ్రవిశ్వవిద్యాలయం అంబేద్కర్ చైర్ ప్రొఫెసర్ ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్, ఏయూ వీసీ ఆచార్య పివిజిడి ప్రసాదరెడ్డి, కె.వెంకటలక్ష్మి 'మెషీన్ లెర్నింగ్ ఆధారితంగా బయో మెడికల్ ఇమేజ్ విశ్లేషణ చేసి ఖచ్చితంగా వ్యాధి నిర్ధారణ చేసే విధానాన్ని అభివృద్ధి చేసినందుకు పేటెంట్ మంజూరైంది. మెషీన్ లెర్నింగ్ సహాయంతో ప్రారంభదశలోనే వ్యాధినిర్ధారణ చేయడం వల్ల రోగికి అవసరమైన చికిత్సను సకాలంలో అందించి స్వస్థత చేకూర్చడం సాధ్యపడుతుంది. ఏయూ అంబేద్కర్ చైర్ గత ఆరు నెలలుగా ఉద్దానం కిడ్నీ వ్యాధిగ్రస్తుల మధ్య ఫీల్డ్ విజిట్ చేసి సేకరించిన డేటాను దీనితో అనుసంధానం చేస్తారు.

అంబేద్కర్ చైర్ ప్రొఫెసర్ ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్, ఏయూ వీసీ ఆచార్య పివిజిడి ప్రసాదరెడ్డి, ఇనకోటి రవి కుమార్‌లు అత్యంత ప్రాధాన్యత, గోప్యత కలిగిన సమాచారాన్ని నెట్ వర్క్ ఆధారితంగా పంపే సమయంలో ప్రత్యేకమైన కోడ్‌ని ఉపయోగించి సురక్షితంగా పంపే విధానాన్ని అభివృద్ధి చేసినందుకు పేటెంట్ లభించింది. రక్షణ రంగంలో, బ్యాంకింగ్ లావాదేవీలు, పరిశ్రమలు, ప్రభుత్వానికి సంబంధించిన వివిధ ప్రముఖమైన సమాచారాలను పంపడానికి ఈ సాంకేతికత ఎంతో ఉపయుక్తంగా నిలుస్తుంది. ఏయూ నూతనంగా రెండు అంతర్జాతీయ పేటెంట్‌లు సాధించడం పట్ల ఏయూ వీసీ ఆచార్య పివిజిడి ప్రసాదరెడ్డి హర్షం వ్యక్తం చేశారు.

గంజాయి సమస్యపై ఫ్లెక్సీ ఏర్పాటు

ప్రజాశక్తి -మధురవాడ : విశాఖలో గంజాయి సమస్య నిర్మూలించాలని దేశ ప్రధాని నరేంద్ర మోడీ దృష్టికి తీసుకెళ్లడానికి జన జాగరణ సమితి ఆధ్వర్యాన మధురవాడ రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద ఫ్లెక్సీని ఏర్పాటు చేసింది. ఈ సందర్భంగా ఆ సంస్థ రాష్ట్ర కన్వీనర్ వాసు ఒక ప్రకటన విడుదలచేశారు. ప్రపంచంలోనే అధిక శాతం యువత ఉన్న మన దేశంలో గంజాయి మత్తుకు బానిసలై బంగారు భవిష్యత్తును బుగ్గిపాలు చేసుకుంటున్నారని తెలిపారు. దేశాభివృద్ధిలో భాగస్వామ్యం కావాల్సిన యువశక్తి నిర్వీర్యం అవుతుందని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ఎక్కడ చూసినా గంజాయి విచ్చలవిడిగా అందరికీ అందుబాటులో ఉండడం వల్ల స్కూల్ పిల్లల నుంచి యూనివర్సిటీ విద్యార్థుల వరకు గంజాయికి బానిసలు అవుతున్నారని వివరించారు. దేశంలో ఎక్కడ గంజాయి పట్టుబడినా దాని మూలాలు విశాఖ ఏజెన్సీతో ముడిపడి ఉంటున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. దేశం మొత్తం 7 లక్షల కేజీలు గంజాయి పట్టుబడితే అందులో 5 లక్షల కేజీలు విశాఖ ఏజెన్సీకి సంబంధించినదని అధికారికంగా నిర్ధారించబడిందని తెలిపారు. దేశంలోనే గంజాయి రాజధానిగావిశాఖ బాగా ప్రసిద్ధి చెందిందని పేర్కొన్నారు. గంజాయి సాగు, అక్రమ రవాణాను అరికట్టడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని తెలిపారు. అంతర్జాతీయ గంజాయి ముఠాల ఆట కట్టించాలంటే కేంద్ర ప్రభుత్వం వల్లనే సాధ్యమవుతుందని, విశాఖ ఏజెన్సీలో గంజాయి సమస్యను జాతీయ సమస్యగా గుర్తించి బిజెపి ఎన్నికల మేనిఫెస్టోలో చేర్చి విశాఖ గంజాయికి రాజధాని అన్న చెడ్డ పేరును దయచేసి తొలగించాలని ప్రధాని నరేంద్ర మోడీకి జన జాగరణ సమితి విజ్ఞప్తి చేసింది.

26 నుంచి సింహగిరిపై శ్రీ సుదర్శన మహాయజ్ఞం

ప్రత్యేక సమాచార కేంద్రం ప్రారంభం
ఆన్ లైన్‌లోనూ టికెట్ల విక్రయాలు

ప్రజాశక్తి-సింహాచలం: సింహాచలం శ్రీ వరహాలక్ష్మి నృసింహస్వామి దేవస్థానం ఆధ్వర్యాన ఈ నెల 26 నుంచి శ్రీసుదర్శన నారసింహ మహా యజ్ఞం ప్రారంభం కానుంది. ఇందుకు సంబంధించి భక్తులు సౌకర్యార్థం సింహగిరిపై గురువారం ప్రత్యేక సమాచార కేంద్రాన్ని ఆలయ ఈవో ఎస్.శ్రీనివాస్‌మూర్తి, ధర్మకర్తల మండలి సభ్యులు గురువారం ప్రారంభించారు. తొలుత సమాచార కేంద్రానికి ఆలయ అర్చక పరివారం ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం టికెట్ల విక్రయాలను ఈవో శ్రీనివాస్‌మూర్తి, ధర్మకర్తల మండలి సభ్యులు ప్రారంభించారు. తొలి టిక్కెట్‌ను శ్రీనివాస్‌మూర్తి కొనుగోలు చేశారు. అనంతరం ఈఓ పాత్రికేయులతో మాట్లాడుతూ, 2018 తర్వాత సింహగిరిపై సుదర్శన నారసింహ మహాయజ్ఞం ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. లోక కల్యాణార్థం చేపట్టే ఈ యాగంలో భక్తులు పాల్గొనాలని కోరారు. ప్రతిరోజూ 500 మంది దంపతులు ఏక కాలంలో పాల్గొనే విధంగా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. యాగం టికెట్ రూ.3 వేలుగా నిర్ణయించినట్లు తెలిపారు. ఆన్‌లైన్, ఆఫ్ లైన్‌లో టికెట్ల విక్రయాలు జరుగుతాయని వివరించారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు గొడవర్తి శ్రీనివాసచార్యులు, ఇరగవరపు వెంకట రమణా చార్యులు, ధర్మకర్తల మండలి సభ్యులు గంట్ల శ్రీనుబాబు, దినేష్‌రాజు, శ్రీదేవి వర్మ, శ్రీదేవి రామలక్ష్మి, రాజేశ్వరి. ఏఈవోలు భ్రమరాంబ, పాలూరి నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికురాలికి సన్మానం

ప్రజాశక్తి-సీతమ్మధార : జివిఎంసి 26వ వార్డులో పారిశుధ్య కార్మికురాలుగా విధులు నిర్వహించిన ధనాల విజయలక్ష్మి గురువారం ఉద్యోగ విరమణ పొందిన సందర్భంగా శానిటరీ ఇన్‌స్పెక్టర్ కార్యాలయంలో ఘనంగా సత్కరించారు. జ్ఞాపికలను బహూకరించారు. ఈ సందర్భంగా సూపర్‌వైజర్ నాగభూషణం మాట్లాడుతూ, 37 సంవత్సరాలుగా విజయలక్ష్మి పారిశుధ్య కార్మికురాలిగా పనిచేస్తూ మంచి పేరు తెచ్చుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఐ విహారికా దంతులూరు శివ, జోనల్ సెక్రటరీ అయినా వెంకటరమణ, ఎం.రాజు, సెక్రటరీ వరప్రసాద్‌నాయుడు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



పారిశుధ్య కార్మికురాలిని సన్మానిస్తున్న నాగభూషణం తదితరులు

నేడు విద్యుత్ అంతరాయం

ప్రజాశక్తి-వేపగుంట : పురుషోత్తపురం 11 కెవి ఎల్‌బి.నగర్ ఫీడర్ నిర్వహణ, చెట్లు నరికివేత పనుల నిమిత్తం శుక్రవారం పలుచోట్ల విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఇఇ పోలాకి శ్రీనివాసరావు తెలిపారు. పురుషోత్తపురం, గోకులదాంకాలనీ, టీచర్స్ కాలనీ, సేనతివాణిపాలెం తదితర ప్రాంతాలకు ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని, వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

వైభవంగా పెనుగోకమాంబ పండగ

ప్రజాశక్తి-పెందుర్తి : జివిఎంసి 88వ వార్డు పరిధి నరవ సమీపంలోని పెనుగోకమాంబ పండగను గురువారం వైభవంగా నిర్వహించారు. ఉదయం నుంచి అమ్మవారికి భక్తులు పసుపు, కుంకమతో మొక్కులను చెల్లించారు. ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. సాయంత్రం వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అమ్మవారిని జనసేన నాయకులు పంచకర్ల రమేష్‌బాబు, గల్లా శ్రీనివాసరావు దర్శించుకున్నారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అమ్మవారి తీర్థ ప్రసాదాలను అందజేశారు.



గ్రంథాలయంలో అందుబాటులో ఉంచిన పోటీ పుస్తకాలు

శాఖా గ్రంథాలయానికి పోటీ పరీక్షల పుస్తకాలు

ప్రజాశక్తి-పెందుర్తి: పెందుర్తి శాఖా గ్రంథాలయానికి 2023 –24 సంవత్సరానికి సంబంధించి వివిధ పోటీ పరీక్షలకు చెందిన 34 పుస్తకాలు కొనుగోలు చేసినట్లు గ్రంథాలయాధికారి బి.సూర్యకళ తెలిపారు. ఆ పుస్తకాలను గురువారం గ్రంథాలయంలో అందుబాటులో ఉంచారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అర్థమెటిక్, రీజనింగ్, డిఎస్‌సి, టెట్, ఇండియన్ జాగ్రఫీ, గ్రూప్–1, గ్రూప్–2, సైన్స్ అండ్ టెక్నాలజీ, ఎస్ఎస్‌సి, బ్యాంకు బుక్స్, ఆర్ఆర్‌బికి సంబంధించి వివిధ పోటీ పరీక్షల పుస్తకాలు జిల్లా గ్రంథాలయ సంస్థచే కొనుగోలుచేసినట్లు తెలిపారు. పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న వారు వీటిని వినియోగించుకోవాలని కోరారు.

పల్స్ పోలియో పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-సీతమ్మధార : ఈ నెల 3వ తేదీన నిర్వహించే పల్స్ పోలియో కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి వారి కార్యాలయంలో డిఎం అండ్ హెచ్‌ఒ డాక్టర్ పి.జగదీశ్వరరావు, జిల్లా ప్రోగ్రాం అధికారులు గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జగదీశ్వరరావు మాట్లాడుతూ, పల్స్ పోలియో కార్యక్రమం ద్వారా ఐదేళ్ల లోపు పిల్లలు 2,08,163 మందికి జిల్లా మొత్తంగా 1002 కేంద్రాల ద్వారా పోలియో చుక్కలు వేయనున్నామని తెలిపారు. 74 మొబైల్ బృందాలు, 32 ట్రాన్సిట్ కేంద్రాలలో కూడా పోలియో చుక్కలు వేసేలా ఏర్పాట్లు చేసామన్నారు. జిల్లాలో 6,51,702 గృహాలను ఈ నెల 4, 5 తేదీల్లో బృందాలుగా ఏర్పడి పరిశీలిస్తారని తెలిపారు. ఏ కారణం చేతనైనా పోలియో చుక్కలు వేయించుకోలేనివారికి ఇంటి వద్దనే వేస్తామన్నారు. జిల్లాలో 2,65,820 డోసుల వాక్సిన్ అందుబాటులో ఉందని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డాక్టర్ ఎస్.జీవనరాణి, బి.నాగేశ్వరరావు, డాక్టర్ బి.ఉమావతి, జిల్లా నోడల్ అధికారి డాక్టర్ ప్రశాంతి తదితరులు పాల్గొన్నారు.

వేతన బకాయిలు చెల్లించాలని రిలే దీక్షలు

ప్రజాశక్తి- చోడవరం : తమకు బకాయి పడ్డ వేతనాలు చెల్లించాలని కోరుతూ చోడవరం పంచాయతీ పారిశుధ్య కార్మికులు పంచాయతీ కార్యాలయం ముందు గురువారం రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ నాయకులు రెడ్డిపల్లి అప్పలరాజు మాట్లాడుతూ కార్మికులకు ఆరు నెలల నుండి జీతాలు ఇవ్వడం లేదన్నారు. వెంటనే జీతాలు చెల్లించకుంటే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

వాలంటీర్లకు సత్కారం

ప్రజాశక్తి-నర్సీపట్నం టౌన్: వాలంటీర్ల సేవలు అభినందనీయమని నర్సీపట్నం మున్సిపల్ చైర్ పర్సన్ బోడపాటి సుబ్బలక్ష్మీ కొనియాడారు. గురువారం 11వ వార్డులో వాలంటీర్లకు వందనం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వాలంటీర్లకు అవార్డులు అందజేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ భేతిరెడ్డి రత్నం, నాయకులు భేతి రెడ్డి విజయ్ కుమార్, కిల్లాడ శ్రీను, భవానీ, అధికారులు నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



సత్కరిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్

బాల్య వివాహాలను నిర్మూలిద్దాం

-రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ సభ్యులు సీతారాం

ప్రజాశక్తి-నర్సీపట్నం టౌన్: రాష్ట్రంలో బాల్య వివాహాల వ్యవస్థను శాశ్వతంగా నిర్మూలించేందుకు అన్ని ప్రభుత్వ శాఖలు, ప్రభుత్వేతర సంస్థల సమన్వయంతో అడుగులు వేద్దామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు గొండు సీతారాం పిలుపునిచ్చారు. గురువారం నర్సీపట్నం ఆర్డీవో జయరాం నేతృత్వంలో ఆర్డీవో కార్యాలయం సమావేశ మందిరంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్, జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ, రెవెన్యూ, విద్యాశాఖ, జిల్లా బాల్య వివాహాల నిర్మూలన అధికారులకు బాల్య వివాహాలు నిర్మూలనలో ప్రభుత్వ శాఖల పాత్రపై డివిజనల్ అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన గొండు సీతారాం మాట్లాడుతూ, బాల్య వివాహాలపై ఆయా పోలీసు స్టేషన్లలో స్థానిక రాజకీయ నాయకుల ఒత్తిడులు పట్టించుకోకుండా పూర్తి స్థాయిలో ఎఫ్ఐఆర్‌లు నమోదు జరిగేలా ఉత్తర్వులు జారీ చేయాలని తమ కమిషన్, డిజిపిని కోరినట్లు తెలిపారు. బాలల హక్కుల పరిరక్షణ, చట్టాల అమలుకు ప్రణాళికలతో అడుగులు వేస్తున్నామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా సదస్సులు, సమావేశాలు, అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.

ఆర్డీవో జయరాం మాట్లాడుతూ, ప్రధానంగా బాల్య వివాహాల నిలుపుదలలో అన్ని ప్రభుత్వ శాఖల కృషి సమన్వయం అవసరం అన్నారు. జిల్లాలో గ్రామ స్థాయి నుండే బాల్య వివాహాలుపై విస్తృత ప్రచారం, అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. అనకాపల్లి స్త్రీ,శిశు సంక్షేమ శాఖ ప్రోజెక్ట్ ఆఫీసర్ కె.అనంత లక్ష్మి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వ సూచనలు, ఆదేశాలతో గ్రామ స్థాయి నుండి వివిధ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సీడ్ స్వచ్ఛంద సంస్థ కార్యదర్శి వి.సన్యాసిరాజు, సిడిపిఓ మేరీ సువార్త, పోలీసు అధికారి బి.జోగారావు, మండల విద్యాశాఖాధికారి తలుపులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సీతారాం

ఇండోర్ బాక్సింగ్ హాల్‌కు శంకుస్థాపన

ప్రజాశక్తి-నర్సీపట్నం టౌన్: స్థానిక ఏరియా ఆసుపత్రి ఎదురుగా ఉన్న పార్కు వద్ద ఇండోర్ బాక్సింగ్ హాల్ నిర్మాణానికి ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, జిల్లా కలెక్టర్ స్పోర్ట్స్ సెస్ గ్రాంట్ నుంచి రూ.60లక్షలు మంజూరు చేయడం జరిగిందన్నారు. దీనిలో 46లక్షలతో ఒక ఆఫీసు రూమ్, ఒక స్పోర్ట్స్ రూమ్, టాయ్‌లెట్ బ్లాక్ ఏర్పాటు చేస్తామన్నారు. బాక్సింగ్ సంబంధిత మెటీరియల్‌కు రూ.14లక్షలు ఖర్చు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ బోడపాటి సుబ్బలక్ష్మీ, వైస్ చైర్మన్ కోనేటి రామకృష్ణ, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ గొలుసు నరసింహమూర్తి, మున్సిపాలిటీ వైసిపి అధ్యక్షులు ఏకా శివ, కౌన్సిలర్లు, మున్సిపల్ కమిషనర్ రవిబాబు, నాయకులు పాల్గొన్నారు.



శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే

విద్యార్థి అభినయ్ ప్రతిభ

ప్రజాశక్తి- చీడికాడ: రాష్ట్ర స్థాయి లీడ్ ఛాంపియన్ షిప్ లో అక్షర శ్రీ విద్యానికేతన్ విద్యార్థి ప్రతిభ కనబరిచారు. ఇటీవల జరిగిన రాష్ట్ర స్థాయి లీడ్ ఛాంపియన్ షిప్ లో మండల కేంద్రంలో అక్షర శ్రీ విద్యానికేతన్ విద్యార్థి గుల్లిపల్లి అభినయ్ ఆన్లైన్‌లో జరిగిన పోటీల్లో రాష్ట్రస్థాయిలో మొదటి స్థానం పొంది జాతీయ స్థాయి కి ఎంపిక అయ్యాడని కరస్పాండెంట్ బొబ్బిలి మధు తెలిపారు.



ప్రశంసాపత్రాన్ని ఇస్తున్న కరస్పాండెంట్

అడవి రాజబాబు ఆలయం ప్రారంభం

ప్రజాశక్తి -కోటవురట్ల: మండలంలోని కైలాసపట్నం గ్రామంలో నూతనంగా నిర్మించిన అడవి రాజబాబు ఆలయాన్ని గురువారం మాజీ ఎమ్మెల్సీ, ఎంఎస్ఎంఇ చైర్మన్ డివి సూర్యనారాయణరాజు ఘనంగా ప్రారంభించారు. పెద్ద సంఖ్యలో భక్తులు అడవి రాజబాబుని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అన్న సమారాధన ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నూకరత్నం, మాజీ సర్పంచ్ నాగేశ్వరరావు, మాజీ జెడ్పిటిసి సభ్యురాలు వెంకటలక్ష్మి, వైసిపి జిల్లా సహాయ కార్యదర్శి సిహెచ్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

పౌర హక్కులపై అవగాహన

ప్రజాశక్తి -కోటవురట్ల: సమాజంలో పౌరుల హక్కుల పట్ల ప్రతి ఒక్కరు అవగాహన పెంచుకోవాలని ఎంపీడీవో కాశీ విశ్వనాథరావు కోరారు. గురువారం బికేపల్లి గ్రామంలో పౌర హక్కుల పట్ల అవగాహన కల్పించారు. ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు రాంబాబు, సాంఘిక సంక్షేమ శాఖ అధికారి రాజ్యలక్ష్మి, ఆర్ఐ ఉర్దవరావు, గ్రామ కార్యదర్శి సంతోషి, తదితరులు పాల్గొన్నారు.

జీవాల పెంపకంపై అవగాహన

ప్రజాశక్తి - మాడుగుల: జాతీయ లైవ్ స్టాక్ మిషన్ ఆధ్వర్యంలో జీవాల పెంపకంలో శాస్త్రీయ యాజమాన్య మెలకువల పై అవగాహన సదస్సు నిర్వహించారు. గురువారం మాడుగులలోని వైయస్సార్ అగ్రి ల్యాబ్ ఆవరణలో పాడేరు డివిజన్ ఉప సంచాలకులు సి.హెచ్. నరసింహులు ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. లింగ నిర్ధారిత వీర్యం, పశు విజ్ఞాన బడుల నిర్వహణ, రైతు భరోసా కేంద్రాల గ్రేడింగ్ 1962 అంబులెన్సు సేవలపై వివరించారు. ఈ కార్యక్రమంలో సహాయ సంచాలకులు చిట్టి నాయుడు పాల్గొన్నారు.

డిప్యూటీ తహశీల్దార్‌గా రాజ్ భరత్

ప్రజాశక్తి-గొలుగొండ: మండల డిప్యూటీ తహశీల్దార్‌గా బి.రాజ్‌భరత్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఎన్నికల బదిలీల్లో భాగంగా ఆయన బుచ్చియ్యపేట మండలం నుండి ఇక్కడకు బదిలిపై వచ్చారు. ఇక్కడ డిప్యూటీ తహశీల్దార్ గా పని చేసిన ఆనందరావు దేవరాపల్లి మండలం బదిలీ అయ్యారు.



మహారాజశ్రీ గౌరవనీయులైన 2వ అదనపు సీనియర్ సివిల్ జడ్జి కోర్టు - విశాఖపట్నం
ఐ.పి 1/2024

బిట్వీన్:
షేక్ కొషర్ అహ్మద్ మరియొకరు ... పిటీషనర్స్
మరియు
బొడ్డేడ లక్ష్మి మరియు 27 మంది ఇతరులు ... రెస్పాండెంట్స్

నోటీసు

టు:
1. బొడ్డాడ లక్ష్మి, భర్త : రామమూర్తి, డోర్ నెం.40-2-143, వార్డు నెం.36, కైలాసపురం, శాంతి నగర్ కాలనీ, విశాఖపట్నం.
2. షేక్ సిలార్ బిబి, భర్త : ఎస్.కె. ఉమర్, డోర్ నెం.1-11-10, గవరపాలెం, సంతోషిమాత గుడి దరి, అనకపల్లి జిల్లా.
3. షేక్ రుక్సానా, భర్త : ఎస్.కె. షరీఫ్, డోర్ నెం.44-23-51, మసీదు వీధి, చిన్నూరు, అక్కయ్యపాలెం, విశాఖపట్నం.
4. షేక్ భాను, భర్త : గౌస్, డోర్ నెం.10-128, గవరపాలెం, సంతోషిమాత గుడి దరి, అనకాపల్లి జిల్లా.
5. షేక్ రజియా, భర్త : ఎస్‌కె హుస్సేన్, డోర్ నెం.44-23-60, మసీదు వీధి, చిన్నూరు, అక్కయ్యపాలెం, విశాఖపట్నం.
6. గంబాల మణి, భర్త : మల్లేశ్వరరావు, డోర్ నెం. 46-224/1, శ్రీ సిద్ధి ఎన్‌క్లేవ్ అపార్ట్‌మెంట్స్, కమలమ్మ నర్సింగ్ హోమ్ వెనుక వీధి, న్యూ కాలనీ, విశాఖపట్నం.
7. సోడ గౌస్, తండ్రి : ఎస్‌కె. వల్లి, డోర్ నెం. 44-23-23, మసీదు వీధి, చిన్నూరు, అక్కయ్యపాలెం, విశాఖపట్నం.
8. సోడ హసీనా, తండ్రి : ఎస్‌కె. వల్లి, డోర్ నెం. 44-23-23, మసీదు వీధి, చిన్నూరు, అక్కయ్యపాలెం, విశాఖపట్నం.
9. షేక్ చాందిని, భర్త : గౌస్, డోర్ నెం. 44-23-23, మసీదు వీధి, చిన్నూరు, అక్కయ్యపాలెం, విశాఖపట్నం.
10. ముట్టి సంధ్యారాణి, భర్త : సునీల్, డోర్ నెం. 44-23-19, మసీదు వీధి, చిన్నూరు, అక్కయ్యపాలెం, విశాఖపట్నం.
11. శిలపసెట్టి ప్రణీతి, భర్త : సూర్య నారాయణ, డోర్ నెం. 35-42-1, హుస్సేన్ నగర్, మర్రిపాలెం, విశాఖపట్నం.
12. కె. రోజా, భర్త : లేటు హరి, డోర్ నెం. 33-37-43, గాయత్రి ఫ్యాన్సీ షాపు ఓనరు, బాలాజీ నగర్, గ్రీన్ గార్డెన్స్, మర్రిపాలెం, విశాఖపట్నం.
13. వి. ధనలక్ష్మి భర్త : నాగేశ్వరావు, డోర్ నెం. 45-33-27/1, అమ్మవారి గుడి ఎదురు వీధి, దొండపర్తి, విశాఖపట్నం.
14. ఎన్. దుర్గారావు, తండ్రి : అప్పారావు, శ్రీకాకుళం టౌన్, శ్రీకాకుళం జిల్లా.
15. తట్టికల శ్రీనివాస్, తండ్రి : నరసింగరావు, శ్రీకాకుళం టౌన్, శ్రీకాకుళం జిల్లా.
16. ఎస్. శేషారెడ్డి, తండ్రి : నగేంద్రరెడ్డి, నెల్లిమర్ల గ్రామం, విజయనగరం జిల్లా.
17. బి. లక్ష్మి, భర్త : సుందరరావు, డోర్ నెం. 44-23-10, మసీదు వీధి, చిన్నూరు, అక్కయ్యపాలెం, విశాఖపట్నం.
18. షేక్ ఏసాకా, భర్త : వల్లి, డోర్ నెం. 44-23-17, మసీదు వీధి, చిన్నూరు, అక్కయ్యపాలెం, విశాఖపట్నం.
19. జి. లక్ష్మి, భర్త : పరమేశ్వరరావు, శ్రీకన్య థియేటర్ ప్రక్కన, న్యూ కాలనీ, విశాఖపట్నం.
20. ఎమ్. లక్ష్మి, భర్త : తిరుమల ప్రసాద్, ఫ్లాట్ నెం.402, సాయి ఎన్‌క్లేవ్, న్యూ కాలనీ, విశాఖపట్నం.
21. ఎ. లక్ష్మి, భర్త : శ్రీను, డోర్ నెం. 35-43-53, గ్రీన్ గార్డెన్స్, మర్రిపాలెం, విశాఖపట్నం.
22. షేక్ వల్లి, తండ్రి : సుభాన్, డోర్ నెం.44-35-33, దుర్గా బజార్, ఆరిలోవ, విశాఖపట్నం.
23. ఎమ్. శ్రీను, తండ్రి : సత్యం, గాయత్రి ఫాస్ట్ ఫుడ్ సెంటర్, లక్కీ షాపింగ్ మాల్ వెనుక వీధి, జగదాంబ సెంటర్, విశాఖపట్నం.
24. సిహెచ్. అమ్మాజమ్మ, భర్త : శేషగిరి, డోర్ నెం.35-43-47, గ్రీన్ గార్డెన్స్, మర్రిపాలెం, విశాఖపట్నం.
25. కె. వెంకటేశ్వరరావు, తండ్రి : పరదేశి నాయుడు, వెంకట్ ఫైనాన్స్ వ్యాపారం, విజయనగరం టౌన్, విజయ నగరం జిల్లా.
26. ఎమ్. సలీమా బీబి, భర్త : నాగూర్, డోర్ నెం. 44-23-47, మసీదు వీధి, చిన్నూరు, అక్కయ్యపాలెం, విశాఖపట్నం.
27. ఎస్. శాంతి, భర్త : దేవేంద్ర, డోర్ నెం. 35-43-52, గ్రీన్ గార్డెన్స్, పంజాబ్ హోటల్, మర్రిపాలెం, విశాఖపట్నం.
28. ఎస్‌కె. వస్తాభి, భర్త : హుస్సైన్, డోర్ నెం. 52-51-3, మసీదు వీధి, మర్రిపాలెం, విశాఖపట్నం.

పై నెంబరు గల ఐ.పి నెం.1/2024 ఇన్‌సాల్వెన్సీ పిటీషన్ నిమిత్తం దాఖలు చేసుకున్న పిటీషన్‌లో సదరు కేసు తే.15.03.2024దీకి పబ్లికేషన్‌కు వాయిదా ఉన్నది. కావున యావన్మందికి తెలియజేయునది కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం తే.15.03.2024దీన ఉదయం 10.30 ని॥లకు సదరు పైన ఉదహరించిన కోర్టులో కోర్టువారి ఎదుట మీరు స్వయంగా గాని, మీ తరపున న్యాయవాదిగారి ద్వారా గాని హాజరు అయ్యి మీకు గల అభ్యంతరాలు ఆక్షేపణలు తెలియజేయవల్సిందిగా కోరడమైనది. లేని యెడల మీ పరోక్షమున కోర్టు ఇచ్చిన తీర్పునకు మీరే బాధ్యులు అగుదురు.

కోర్టు వారి ఉత్తర్వులు మేరకు
జె.సి. రామకృష్ణ
విశాఖపట్నం (న్యాయవాది), విశాఖపట్నం.
తేది.16.02.2024 సెల్ నెం.9912439360

ప్రతికా ప్రకటన
మహారాజశ్రీ ప్రిన్సిపాల్ జిల్లా జడ్జి వారి కోర్టు, పశ్చిమగోదావరి జిల్లా, ఏలూరు
ఎం.వి.ఓ.పి. నెం. 344/2022

బిట్వీన్:
మంజుల వరలక్ష్మి & 3 Others -పిటీషనర్స్
మరియు
తోడేటి అంజి & 2 Others -రెస్పాండెంట్స్

టు:
1వ రెస్పాండెంట్: తోడేటి అంజి, తండ్రి: శ్రీను, హిందూ, మగ, వయస్సు 24 సం॥లు, లారీ డ్రైవర్, లారీ డ్రైవర్ బేరింగ్ నెం. TS 05 UD 2999.
అడ్రస్: డోర్ నెంబర్ 2-124, బల్లేపల్లి గ్రామం, ఖమ్మం, ఖమ్మం జిల్లా, తెలంగాణ.

పై నెంబర్ గ్రంధములో మీరు 1వ రెస్పాండెంట్ అయి ఉన్నారు. మేము ఎన్నిసార్లు కోర్టు ద్వారా మీకు సమన్లు పంపించినను తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. అందువలన శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం పత్రిక ముఖముగా తెలియజేయునది ఏమనగా, ది. 15-03-2024వ తేదీన పై నెంబరు గ్రంధములో శ్రీ కోర్టు వారి ఎదుట మీ హాజరు నిమిత్తం వాయిదా అయి ఉన్నది. కావున ఆరోజు ఉదయం గం॥ 10.30 ని॥లకు స్వయముగా గాని, లేదా మీ అడ్వకేట్ గారి ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేనియెడల సదరు పై నెంబర్ గ్రంధములో మీ యొక్క పరోక్షముగా విచారించబడును.

మాగంటి లక్ష్మణ్‌కుమార్
కె.వి.ఎస్.సోమయాజి, న్యాయవాదులు
ఏలూరు, సెల్: 98852 79889

IN THE HON'BLE COURT OF THE II ADDL. SENIOR CIVIL JUDGE AT: VISAKHAPATNAM
I.A.312/2023 in O.S.78/2023

Between:
Smt. Garikina (Kambala) Yellayyamma ...Petitioner/Plaintiff
And:
Smt. Garikina Saraswathi ...Respondent/Defendant

NOTICE

To,
The Respondent:
Smt. Garikina Saraswathi,
W/o. Vasudeva Rao,
Hindu, Aged 55 years,
R/at D.No.36-93-263/63,
Indiranagar, Kancharapalem,
Visakhapatnam.

Please take notice that the above-named petitioner has instituted the above I.A. against the respondent and the same stands posted to **13-03-2024** for your appearance on that day at **10:30 A.M.**, you should appear before the afore said Hon'ble Court either in person or through on Advocate without fail, else the matter will determined in your absence, exparte.

(By Order of the Hon'ble Court)
K. RAGHU NADH,
Advocate
Visakhapatnam,
Cell: 9398235698.

IN THE HON'BLE COURT OF THE II ADDL. SENIOR CIVIL JUDGE AT: VISAKHAPATNAM
I.A.311/2023 in O.S.78/2023

Between:
Smt. Garikina (Kambala) Yellayyamma ...Petitioner/Plaintiff
And:
Smt. Garikina Saraswathi ...Respondent/Defendant

NOTICE

To,
The Respondent:
Smt. Garikina Saraswathi,
W/o. Vasudeva Rao,
Hindu, Aged 55 years,
R/at D.No.36-93-263/63,
Indiranagar, Kancharapalem,
Visakhapatnam.

Please take notice that the above-named petitioner has instituted the above I.A. against the respondent and the same stands posted to **13-03-2024** for your appearance on that day at **10:30 A.M.**, you should appear before the afore said Hon'ble Court either in person or through on Advocate without fail, else the matter will determined in your absence, exparte.

(By Order of the Hon'ble Court)
K. RAGHU NADH,
Advocate
Visakhapatnam,
Cell: 9398235698.

IN THE HON'BLE COURT OF THE II ADDL. SENIOR CIVIL JUDGE AT: VISAKHAPATNAM
O.S.78/2023

Between:
Smt. Garikina (Kambala) Yellayyamma ...Plaintiff
And:
Smt. Garikina Saraswathi ...Defendant

SUMMONS

To,
The Defendant:
Smt. Garikina Saraswathi,
W/o. Vasudeva Rao,
Hindu, Aged 55 years,
R/at D.No.36-93-263/63,
Indiranagar, Kancharapalem,
Visakhapatnam.

Please take notice that the above-named plaintiff has instituted the above suit against the defendant and the same stands posted to **13-03-2024** for your appearance on that day at **10:30 A.M.**, you should appear before the afore said Hon'ble Court either in person or through on Advocate without fail, else the matter will determined in your absence, exparte.

(By Order of the Hon'ble Court)
K. RAGHU NADH,
Advocates
Visakhapatnam,
Cell: 9398235698.

IN THE HON'BLE COURT OF THE JUNIOR CIVIL JUDGE AT: GAJUWAKA
O.S.262/2023

Between:
CANARA BANK, Kurmannapalem Branch, Visakhapatnam, Rep. by its Branch Manager ... Plaintiff
And:
M/s. Akshaya Swagruha Foods, Rep. by its Prop: Sri Ganta Vykunta Rao & another ...Defendants

SUMMONS

To,
D-1: M/s. Akshaya Swagruha Foods, Rep. by its Prop: Sri Ganta Vykunta Rao, S/o. Satyanarayana, D.No.31-27-61/3, Opp: Annapurna Theatre, Duvvada Station Road, Visakhapatnam-530046.
D-2: Sri Ganta Vykunta Rao, S/o. Satyanarayana,D.No.24-80-45, Opp. Sanath Nagar, Gajuwaka, Visakhapatnam-530026.

Take notice that, the above-named plaintiff instituted the above suit against you under Order VII Rule (1) read with section 26 of Civil Procedure Code for suit claim. You are hereby summoned to appear in the above Court in person or by Pleader duly instructed and able to answer all material questions relating to the above suit on the day **22-03-2024** at **10:30 A.M**. Take notice that in default of your appearance on that day and hour, the suit will be heard and determined in your absence basing on the material available in the Court.

(By Order of the Hon'ble Court)
G.V.S. PURUSHOTHAMA RAO,
Advocate, Visakhapatnam.

IN THE HON'BLE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE AT: GAJUWAKA
I.A.354/2023 in O.S.217/2018

Between:
CANARA BANK, Kurmannapalem Branch, Visakhapatnam, Rep. by its Branch Manager ...Petitioner/Plaintiff
And:
M/s. Sree Venkata Lakshmi Electricals, Rep. by its Prop: Smt. R.Venkata Lakshmi & another ...Respondents/Defendants

NOTICE

To,
R-1: M/s. Sree Venkata Lakshmi Electricals, Rep. by its Prop: Smt. Rajana Venkata Lakshmi, D.No.31-38-286/7, Rajeev Nagar, Rasalamma Colony, Kurmannapalem, Visakhapatnam-530046.
R-2: Smt. Rajana Venkata Lakshmi, W/o. Sri R. Apparao, Rest-do-

Take notice that, the above-named petitioner/plaintiff in the above suit filed the above application I.A.354/2023 to condone the delay of 456 days in filing a petition to restore O.S.217/2018 to file of Hon'ble Court and the same stands posted to **19-03-2024** for your appearance. You are hereby required to appear in the above Court either in person or through your duly instructed Advocate on **19-03-2024** at **10:30 A.M.**, failing which the matter will be decided in your absence and exparte.

(By Order of the Hon'ble Court)
G.V.S. PURUSHOTHAMA RAO,
Advocate, Visakhapatnam.

భవన నిర్మాణ కార్మికుల ధర్నా



ధర్నానుద్దేశించి మాట్లాడుతున్న శ్రీనివాసరావు

ప్రజాశక్తి-యంత్రాంగం

భవన నిర్మాణ కార్మికుల కడుపుకొట్టే 1214 తాత్కాలిక జిఒను రద్దుచేయాలని, ఇసుక, సిమెంటు ధరలు తగ్గించాలని, 60సంవత్సరాలు దాటిన భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డు ద్వారా పెన్షన్, గుర్తింపు కార్డులు, పెండింగ్ క్లెయిమ్‌లు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ విశాఖపట్నం జిల్లాలో పలుచోట్ల సిఐటియు ఆధ్వర్యాన కార్మికులు గురువారం ధర్నా చేశారు.

ములగాడ : జివిఎంసి 59వ వార్డు పరిధి నెహ్రూనగర్ లేబర్ జంక్షన్‌లో భవన నిర్మాణ కార్మిక సంఘం నెహ్రూనగర్ కమిటీ ఆధ్వర్యాన ధర్నా నిర్వహించారు. భవన నిర్మాణ కార్మిక సంఘం మల్కాపురం జోన్ అధ్యక్షులు జె.రామునాయుడు అధ్యక్షతన జరిగిన ధర్నాలో జిల్లా కార్యదర్శి బి.శ్రీనివాసరావు మాట్లాడుతూ, భవన నిర్మాణ కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు ద్వారా ఇచ్చిన పథకాలను ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఆపేసి సుమారు రూ.800 కోట్లు సంక్షేమ బోర్డు నిధులను దారి మళ్లించడం దుర్మార్గమన్నారు. ఇసుక, సిమెంట్ ధరలు పెరగడంతో పనులు లేక నిర్మాణ కార్మికులు పస్తులతో ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. రానున్న ఎన్నికల్లో భవన నిర్మాణ కార్మికుల సత్తా ఏమిటో చూపిస్తారని ప్రభుత్వానికి హెచ్చరించారు. ఈ ధర్నాలో సిఐటియు మల్కాపురం జోన్ అధ్యక్షులు కె.పెంటారావు, ప్రధాన కార్యదర్శి ఆర్.లక్ష్మణమూర్తి, సంఘం సభ్యులు చీమల పైడినాయుడు, వై.గంగాధర్, బూడి శ్రీను, సుభాన్, సురేష్, రామకృష్ణ, శ్రీనివాసరావు, అప్పలనాయుడు, కె.వెంకటేష్ పాల్గొన్నారు.

ఎన్ఎడిలో

కరాస : విశాఖ జిల్లా బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) గోపాలపట్నం జోన్ కమిటీ ఆధ్వర్యాన ఎన్ఎడి కొత్తరోడ్డులో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు బి.వెంకటరావు మాట్లాడుతూ, భవన నిర్మాణ కార్మికుల సంక్షేమం కోసం 2009లో వైఎస్.రాజశేఖర్‌రెడ్డి ప్రభుత్వం సంక్షేమ బోర్డును ఏర్పాటుచేసిందని తెలిపారు. ఈ సంక్షేమ బోర్డు ద్వారా భవన నిర్మాణ కార్మికుని భార్య, కుమార్తె డెలివరీలకు రూ.40 వేలు, సహజ మరణానికి రూ.80 వేలు, ప్రమాద మరణానికి రూ.5.20 లక్షలు చెల్లించేవారని తెలిపారు. వీటిని జగన్ ప్రభుత్వం ఆపివేసిందన్నారు. సంక్షేమ బోర్డు నిధులను ప్రభుత్వ పథకాలకు మళ్లించి అన్యాయం చేశారని విమర్శించారు. భవన నిర్మాణ కార్మికుల డబ్బులు వెంటనే విడుదల చేయాలని, ఉచితంగా ఇసుక సరఫరా చేయాలని నినదించారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు ఆర్.మల్లేష్, బి.శివాజీ తదితరులు పాల్గొన్నారు.

అనకాపల్లి : ఆంధ్రప్రదేశ్ భవన, ఇతర నిర్మాణ కార్మికులు కోసం పెట్టిన సంక్షేమ బోర్డును తక్షణమే పునరుద్ధరణ చేయాలని ఏపీ బిల్డింగ్ అండ్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోన లక్ష్మణ డిమాండ్ చేశారు. ఈ మేరకు స్థానిక ఆర్‌డిఓ కార్యాలయం వద్ద గురువారం ధర్నా నిర్వహించి, ఏఓ గంగాధర్‌కు వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో సంఘం నాయకులు చిన్ని చిన్న, సిహెచ్.అప్పలనాయుడు, సిరా అప్పలరాజు, అల్లం శంకర్, బండారు వెంకటేష్, నర్సింగరావు పాల్గొన్నారు.



ఎన్ఎడి వద్ద ధర్నానుద్దేశించి మాట్లాడుతున్న వెంకటరావు

నేరాలు ఘోరాలు

పసికందు మృతదేహం లభ్యం

ప్రజాశక్తి -ఆనందపురం : ఆనందపురం మండలం బోయపాలెం జంక్షన్‌లో శశి కాలేజ్ కాంపౌండ్ వద్ద గుర్తుతెలియని పసికందు మృతదేహం లభ్యమైంది. కాలేజీ వెనుక భాగంలో గుర్తుతెలియని పసికందు చనిపోయి ఉండడాన్ని గుర్తించిన యాజమాన్యం పోలీసులకు సమాచారమందించారు. ఒకరోజు వయసు గల పాపను ఎవరో ఇక్కడ పెట్టేసి వెళ్లిపోయి ఉంటారని పోలీసులు అనుమానిస్తున్నారు. ఆనందపురం సిఐ టి.తిరుపతిరావు, విఆర్‌ఓ దేవరాజు సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు అడిగి తెలుసుకున్నారు. పసికందు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం భీమిలి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

సివిల్ ఇంజనీరింగ్‌లో అపార అవకాశాలు

జాతీయ ప్రాజెక్టుల నిపుణుడు డాక్టర్ సాయిబాబా

ప్రజాశక్తి-విశాఖపట్నం : ప్రభుత్వం చేపట్టే రైలు ప్రాజెక్టులు, ఫ్లై ఓవర్లు, జాతీయ రహదారుల విస్తరణ వంటి మౌలిక సదుపాయాల కల్పనపై ప్రధానంగా దృష్టి సారిస్తున్న నేపథ్యంలో సివిల్ ఇంజనీరింగ్ నిపుణులకు నైపుణ్య పరంగా, ఉపాధి పరంగా అపారమైన అవకాశాలు ఎదురుచూస్తున్నాయని రైల్వే వంతెనల సహా దేశంలోని వివిధ ప్రాజెక్టుల నిర్మాణంలో కీలకపాత్ర పోషించిన నిపుణుడు డాక్టర్ ఎ.సాయిబాబా పేర్కొన్నారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ సివిల్ ఇంజనీరింగ్ విభాగంలో గురువారం ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. సివిల్ ఇంజనీరింగ్ అంటే భవన నిర్మాణం కాదని, సృష్టికి ప్రతిసృష్టి చేయడం, సాంకేతికంగా దేశాన్ని ఉన్నత స్థానంలో ఉంచడమని చెప్పారు. సముద్రాలపై నిర్మించే వంతెనలు, అటవీ ప్రాంతాలలో కొండలను తొలచి నిర్మించే రైల్వే టన్నెల్స్, విమానాశ్రయాలు, జాతీయ రహదారులు, నీటిని నిల్వ చేసే ఆనకట్టలు సివిల్ ఇంజనీరింగ్ గొప్పతనాన్ని తెలుపుతాయన్నారు. ఈశాన్య రాష్ట్రాలలో తన పర్యవేక్షణలో జరిగిన రైల్వే వంతెనల నిర్మాణం వెనుక సాంకేతిక సమాచారాన్ని ఆయన వివరించారు. ఏ నిర్మాణానికి ఐనా భద్రతా ప్రమాణాలు పాటించడం కీలకమని తెలిపారు. ప్రస్తుతం తాను పర్యవేక్షిస్తున్న పలు ప్రాజెక్టులలో గీతం సివిల్ ఇంజనీరింగ్ విద్యార్థులకు ఇంటర్న్ షిప్ అవకాశాలు కల్పించడానికి సిద్ధంగా ఉన్నట్లు డాక్టర్ సాయిబాబా ప్రకటించారు.

గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డైరక్టర్ ప్రొఫెసర్ కె.నాగేంద్రప్రసాద్ అధ్యక్షతన సాగిన కార్యక్రమంలో సివిల్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో జరుగుతున్న పరిశోధనా ప్రాజెక్టులు, కన్సల్టెన్సీ సేవల గురించి విభాగాధిపతి డాక్టర్ డి.ముకుంద్ వివరించారు. ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజినీర్స్ (ఇండియా) ఫ్యాకల్టీ కో-ఆర్డినేటర్ డాక్టర్ పి.చందనకుమార్ తదితరులు పాల్గొన్నారు.

వైసిపి పాలనపై పోరాటం

ప్రజాశక్తి-అనకాపల్లి : వైసిపి ప్రభుత్వ అరాచక పాలనపై టిడిపి జనసేన పార్టీలు ఐక్యంగా పోరాడుతున్నాయని టిడిపి జిల్లా అధ్యక్షులు బుద్ద నాగ జగదీశ్వరరావు అన్నారు. స్థానిక పార్లమెంటరీ పార్టీ కార్యాలయంలో గురువారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బుధవారం తాడేపల్లిగూడెం సభను చూసి తాడేపల్లి పాలెం దద్దరిల్లిందని పేర్కొన్నారు. రాబోయే ఎన్నికలు రాష్ట్రానికి అత్యంత కీలకమన్నారు. టిడిపి జనసేన చేతులు కలిపింది వ్యక్తిగత ప్రయోజనాలు, అధికారం కోసం కాదని, 5 కోట్ల రాష్ట్ర ప్రజల భవిష్యత్తు కోసమని చెప్పారు. టిడిపి జనసేన పొత్తు సూపర్ హిట్ అవుతుందన్నారు.

అప్పన్నను దర్శించిన ఐఎఎస్ అధికారి

ప్రజాశక్తి - సింహాచలం : సింహాద్రి అప్పన్నను తెలంగాణ స్టేట్ సర్వీస్ కమిషన్ మెంబర్ అనిత రాజేంద్ర కుటుంబ సమేతంగా గురువారం దర్శించుకున్నారు. వారికి ఆలయ అధికారులు స్వాగతం పలికారు. వారు ముందుగా కప్పస్తంభాన్ని ఆలింగనం చేసుకున్నారు. బేడా మండపం చుట్టూ ప్రదక్షిణ చేశారు. స్వామి అంతరాలయంలోనూ, గోదాదేవి సన్నిధిలోనూ, గోత్రనామాలతో ప్రత్యేక పూజలు జరిపారు. అనంతరం ఆస్థాన మండపంలో అర్చకులు ఆశీర్వదించారు. వారిని ఆలయ సహాయ కార్య నిర్వహణాధికారి భ్రమరాంబ స్వామివారి సాలువతో సత్కరించి, స్వామివారి చిత్రపటాన్ని, ప్రసాదాలను అందజేశారు.

ముగిసిన ఎన్ఎస్ఎస్ శిబిరం

ప్రజాశక్తి- ఆనందపురం : మండలంలోని సొంట్యాం సడిపల్లి సత్యనారాయణ రాజు ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యాన కణమాంలో నిర్వహించిన కార్యక్రమాలు గురువారంతో ముగిశాయి. వారం రోజులపాటు గ్రామంలో పలు సేవా కార్యక్రమాలు విద్యార్థులు నిర్వహించారు. గురువారం ప్రభుత్వ పాఠశాలలో పిల్లలకు వివిధ ఆటలు, వ్యాసరచన పోటీలు, ప్రాజెక్ట్ ఎగ్జిబిషన్ నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలకు గడియారాన్ని బహుమతిగా అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆబోతు అప్పలరాము, ఎన్ఎస్ఎస్ పిఒ హరగోపాల్, పీడీ. దిల్లేశ్వరరావు పాల్గొన్నారు.

పలుచోట్ల సైన్స్ డే



కోరమాండల్‌లో విద్యార్థులకు మెమొంటోలు అందిస్తున్న అతిథులు

ప్రజాశక్తి-యంత్రాంగం

పలుచోట్ల సైన్స్ డే కార్యక్రమాలను గురువారమూ నిర్వహించారు.

ఆనందపురం : ఆనందపురం మండలం సొంట్యాంలోని శ్రీవిశ్వ పాఠశాలలో సైన్స్‌డే నిర్వహించారు. గణితం, జీవ, భౌతిక, రసాయన శాస్త్రాలకు సంబంధించి విద్యార్థులు తయారుచేసిన రకరకాల నమూనాలను పాఠశాల ఆవరణలో ప్రదర్శించారు. ఈ నమూనాలను ఎయు పూర్వ ఉపకులపతి జి.నాగేశ్వరరావు తిలకించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది పున్నారావు, సంజీవ్, జనార్ధన, రవి, శ్రీధర్ పాల్గొన్నారు.

ములగాడ : కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ కంపెనీ ఆధ్వర్యాన సంస్థ మైదానంలో సైన్స్ ఫెయిర్‌ను గురువారం నిర్వహించారు. ఈ సైన్స్ ఫెయిర్‌ను విశాఖపట్నం ఆర్‌డిఒ హుస్సేన్ ప్రారంభించారు. రెండు నెలలుగా సుమారు 30 ప్రభుత్వ, ప్రయివేట్ కళాశాల విద్యార్థులతో వారి పాఠశాలల్లో పోటీలు నిర్వహించి ప్రతి స్కూల్ నుంచి 5 గురు ది బెస్ట్ విద్యార్థులను ఎంపిక చేసి 150 ప్రాజెక్టులతో ఇక్కడ పోటీలు ఏర్పాటుచేశారు. ఈ పోటీల్లో మొదటి బహుమతి సంసుద్దీన్ ఇంటర్నేషనల్ హైస్కూల్, రెండవ బహుమతిని మార్వెల్ స్కూల్, మూడవ బహుమతిని నడుపూరు హైస్కూల్ గెలుచుకున్నాయి. ప్రథమ బహుమతిగా రూ.10 వేలు, షీల్డ్, రెండో బహుమతిగా రూ.5 వేలు, షీల్డ్, మూడో బహుమతిగా రూ.3 వేలు, షీల్డ్ అందించారు. ఈ కార్యక్రమంలో సోషల్ వెల్ఫేర్ డీడీ రామారావు, ఎయు ప్రొఫెసర్ డివిఆర్ మూర్తి, కోరమాండల్ ప్రతినిధులు జ్ఞానసుందరం, రెడ్డిపల్లి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

'ఎవిఎన్' లో

కలెక్టరేట్ : నగరంలోని ఎవిఎన్ కాలేజీలో గురువారం సెట్విన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సైన్స్‌డే సంబరాల్లో ఎయు ఫిజిక్స్ విభాగాధిపతి ప్రొఫెసర్ ఎస్.శ్రీనివాసరావు పాల్గొని సర్ సివి రామన్ విగ్రహానికి నివాళు లర్పించారు. విద్యార్థులకు వ్యాసరచన, మోడల్ మేకింగ్ ఇతర పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు సెట్విస్ మేనేజర్ సూర్యప్రకాశరావు, కళాశాల ప్రిన్సిపాల్ ఎం.సింహాద్రి నాయుడు, డీన్ జి.శంకరనారాయణ, డాక్టర్ పి.గాంధీ, డాక్టర్ ఎ.అర్చన, ఎం.స్వరాజ్యలక్ష్మి, డాక్టర్ టి.కుమార్, ఎస్. హైమవతి, ఎన్. అనంతలక్ష్మి,ఎం.శిరీష,డి. అనిత, శ్రీలత, ఎస్‌కె నదీం, ఎజిబి శంకర్, కెఎ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

సామాజిక భవనాలు ప్రారంభం

ప్రజాశక్తి-సీతమ్మధార : జివిఎంసి 24వ వార్డులో నిర్మించిన మూడు సామాజిక భవనాలను కార్పొరేటర్ సాడి పద్మారెడ్డి సమక్షంలో ఉత్తర నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త కెకె.రాజు గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కెకె.రాజు మాట్లాడుతూ, నక్కవానిపాలెంలో రూ.15.80 లక్షలతో సామాజిక భవనం, క్రాంతినగర్‌లో రూ.9.80 లక్షలతో సామాజిక భవనం, పాత రేసపువానిపాలెంలో రూ.19.80 లక్షలతో సచివాలయ భవనం నిర్మించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెసిఎస్ మండల కన్వీనర్ మురళీకృష్ణారెడ్డి, 24వ వార్డు నాయకులు, గ్రామ పెద్దలు, సచివాలయ కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు.

ఎయు ఇంజినీరింగ్ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-విశాఖపట్నం : ఆంధ్రవిశ్వవిద్యాలయం ఇంజినీరింగ్ కళాశాల ఎన్విరాన్‌మెంటల్ ఇంజినీరింగ్ విభాగం విద్యార్థులు తమ ప్రతిభను చాటారు. ఇటీవల చెన్నయ్‌లోని వెల్‌టెక్ యూనివర్సిటీలో నిర్వహించిన ఇంటర్నేషనల్ ప్రాజెక్ట్ కాంపిటేషన్ విసాయ్ -2024లో తమ సత్తా చాటారు. 200 కళాశాలలు పాల్గొనగా ఏయూ విద్యార్థుల బృందం ప్రథమ బహుమతిని సాధించింది. నిర్వాహకులు ఇచ్చిన ప్రత్యేక అంశంపై నిర్వహించిన మరొక పోటీలో ఏయూ విద్యార్థుల బృందం ద్వితీయ బహుమతిని, మరొక బృందం కన్సలేషన్ బహుమతిని సాధించాయి. ఏయూ విద్యార్థుల బృందం ప్రతిష్టాత్మకంగా స్పానర్‌షిప్‌ను సాధించింది. వీల్స్ ఇండియా లిమిటెడ్ వైస్ ప్రెసిడెంట్ (రీసెర్చ్-డెవలప్‌మెంట్) వి.పద్మనాభన్ విద్యార్థులకు స్పాన్సర్‌షిప్‌ను అందించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఏయూ వీసీ ఆచార్య పివిజిడి ప్రసాదరెడ్డి తన కార్యాలయంలో అభినందించారు.

తోపుడు బండిలా తల్లీబిడ్డ ఎక్స్‌ప్రెస్



వాహనాన్ని నెడుతున్న సిబ్బంది

ప్రజాశక్తి-గొలుగొండ: మండలంలోని కృష్ణదేవిపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో తల్లీబిడ్డ ఎక్స్‌ప్రెస్ వాహనానికి బ్యాటరీ ఏర్పాటు చేయాలని పలువురు కోరుతున్నారు. గత మూడు నెలలుగా బ్యాటరీ పని చేయక పోవడంతో వాహనాన్ని నెట్టి స్టార్ట్ చేయాల్సిన పరిస్థితి ఉందని చెబుతున్నారు. దీంతో సమయానికి గమ్యస్థానం చేరుకునే పరిస్థితి లేదని వాపోతున్నారు. తల్లిబిడ్డను తీసుకువెళ్లే క్రమంలో ఒక్కో సారి మధ్యలో వాహనం నిలిచిపోతే అప్పుడు పడే ఇబ్బందులు వర్ణణాతీతం. ఇప్పటికైనా ఉన్నతాధికారులు ఈ వాహనానికి బ్యాటరీ ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

ఇంటర్ పరీక్షా కేంద్రాల పరిశీలన

ప్రజాశక్తి -నక్కపల్లి:ఇంటర్మీడియట్ పరీక్షలు శుక్రవారం నుండి ప్రారంభం కావడంతో స్థానిక రెసిడెన్షియల్ కళాశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాలను సీఐ విజయ్ కుమార్ గురువారం పరిశీలించారు. పరీక్షా కేంద్రాల్లో ఏర్పాట్లును పరిశీలించారు. ఏర్పాట్లపై ప్రిన్సిపల్‌లతో చర్చించారు. పరీక్షా కేంద్రాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసామని, విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద పోలీస్ బందోబస్తు ఉంటుందని సీఐ తెలిపారు.

ఇంటర్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

గొలుగొండ మండలంలోని కేడిపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం నుంచి జరగనున్న ఇంటర్ పరీక్షలకు సంబంధించి ఏర్పాట్లు పూర్తయ్యాయని ప్రిన్సిపాల్ రుత్తల గంగరాజు తెలిపారు. సీసీ కెమరాలను సిద్దం చేశామన్నారు. స్థానిక విద్యార్థులతో పాటు గొలుగొండ గురుకుల, కస్తూర్బా గాంధీ కళాశాల, ఎల్ఎన్ఎం నాయడు ప్రైవేటు జూనియర్ కళాశాలకు చెందిన 479 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారన్నారు.

సాగుదారులకు పరిహారం చెల్లించాలి

ప్రజాశక్తి -నక్కపల్లి : మండలంలోని రాజయ్యపేటలో వైజాగ్ - చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్ కోసం సేకరించిన సాగు భూములకు సంబంధించి పరిహారం చెల్లించాలని సాగుదారులు డిమాండ్ చేశారు. గురువారం భూముల రీ సర్వే డిటి ఈశ్వరరావుకు వినతిపత్రం అందజేసారు.గత 30 సంవత్సరాల నుండి సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నామని, ఆ భూముల తప్ప వేరే ఆధారం లేదని నష్టపరిహారం చెల్లించి న్యాయం చేయాలని కోరారు. లేనిపక్షంలో భూములు జోలికి వస్తే అడ్డుకుంటామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మత్స్యకార నాయకులు పిక్కి కోదండరావు, పలువురు సాగుదారులు పాల్గొన్నారు .

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి : సిఐ

ప్రజాశక్తి -నక్కపల్లి : ఆటో ఓనర్ కం డ్రైవర్లు తప్పని సరిగా రోడ్డు నియమ నిబంధనలు పాటించాలని సిఐ విజయ్ కుమార్ కోరారు. మండలంలోని రాజయ్యపేటలో శ్రీ నూకతాత ఆటో యూనియన్‌కు సంబంధించి ఓనర్ కం డ్రైవర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సిఐ మాట్లాడుతూ, వాహనదారులు తప్పనిసరిగా లైసెన్సు కలిగి ఉండాలన్నారు.ఆటోలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించకూడదని సూచించారు. స్కూల్ పిల్లలను స్కూలుకు తీసుకు వెళ్ళేటప్పుడు తగు జాగ్రత్తలు పాటించాలని, స్పీడు నియంత్రించాలని తెలిపారు.

ఉపాధి హామీ పనులపై ప్రజావేదిక

ప్రజాశక్తి-మాకవరపాలెం:మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో గురువారం ఉపాధి పనులపై ప్రజావేదిక నిర్వహించారు. ఈ నెల 16 నుంచి 28 వరకు ఉపాధి పనులు, పింఛన్లు, నిధులపై తనిఖీలు జరిగాయి. ఈ తనిఖీల్లో గుర్తించిన అంశాలను ప్రజావేదికలో వినిపించారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ పథకం అదనపు పీడీ రోజారమణి మాట్లాడుతూ, పక్కదారి పట్టిన నిధులను రికవరీ చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి రుత్తల సత్యనారాయణ, ఉపాది సిబ్బంది పాల్గొన్నారు.

నాటుసారాతో అనర్థాలు


ప్రజాశక్తి-గొలుగొండ: స్పెషల్ ఎన్‌ఫోర్సుమెంట్ ఎస్సై రహీం గురువారం మండలంలోని చోద్యం గ్రామంలో నాటు సారాతో కలిగే అనర్థాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ, నాటుసారా తాగడంతో అనారోగ్యం పాలై కుటుంబాలు రోడ్డున పడతాయన్నారు. నాటుసారాకు దూరంగా ఉండాలన్నారు

జగనన్న ఇళ్ల రిజిస్ట్రేషన్లకు చిక్కులు

- పట్టాల్లో కేటాయించిన స్థలం సర్వే నెంబర్ల తారుమారు



గతంలో కేటాయించిన కాలనీ ఇళ్ల స్థలం



ప్రస్తుతం నిర్మాణం చేపట్టుకుంటున్న కాలనీ ఇల్లు

ప్రజాశక్తి-కోటవురట్ల: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా జగనన్న కాలనీ ఇల్లు రిజిస్ట్రేషన్లు చేపడుతున్నా, మండలంలోని లింగాపురం గ్రామంలో నిర్మించుకున్న లబ్ధిదారులకు రిజిస్ట్రేషన్లు కాకపోవడంతో కార్యాలయం చుట్టూ తిరుగుతున్నారు. గ్రామంలో తొలుత 65/16 సర్వే నంబర్‌లో 50 సెంట్లు ప్రభుత్వ భూమిని లబ్ధిదారులు 20 మందికి కేటాయించారు. కేటాయించిన స్థలానికి రోడ్డు సక్రమంగా లేకపోవడంతో తదుపరి 162/6లో 70 సెంట్లు ప్రభుత్వ భూమి కేటాయించి 34 మందిని లబ్ధిదారులను ఎంపిక చేశారు. ఇక్కడ తొలుత కేటాయించిన 65/16 సర్వే నెంబర్‌తో వారికి ఇళ్ల పట్టాలు అందజేశారు. వాస్తవానికి వారు నిర్మించుకున్న ఇల్లు 162/6 సర్వే నెంబరులో ఉండడంతో రిజిస్ట్రేషన్ ప్రక్రియ నిలిచిపోయింది. ఈ విషయమై ఉప తాహసిల్దార్ సోమశేఖర్‌ను వివరణ కోరగా సర్వే నంబర్ 162/6 బౌండరీ అప్డేట్ చేయవలసి ఉందని, అనంతరం పంచాయతీ కార్యదర్శి లాగిన్ అప్డేట్ అయిన తర్వాత రిజిస్ట్రేషన్లు ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు.

కార్యకర్తలు సన్నద్ధం కావాలి

'నిజం గెలవాలి'లో నారా భువనేశ్వరి పిలుపు



మునగపాకలో బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న భువనేశ్వరి

ప్రజాశక్తి-కొత్తకోట: నిజం గెలవాలి కార్యక్రమంలో భాగంగా టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి గురువారం రావికమతం మండలం గంపవానిపాలెం గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆమెకు మాజీ ఎంఎల్‌ఏ కె యస్ ఎన్ యస్ రాజు, నియోజకవర్గం ఇంచార్జి తాతయ్యబాబు, మహిళా అధ్యక్షురాలు కోట నీలవేణి గోవిందరావు, మండల పార్టీ అధ్యక్షులు కొండనాయుడు, పలువురు టీడీపీ శ్రేణులు స్వాగతం పలికారు. ఇటీవల చంద్రబాబు నాయుడు అరెస్ట్ తో మనస్థా పం చెంది మృతి చెందిన మాకిరెడ్డి పెద్దమ్మ కుటుంబాన్ని పరామర్శించి రూ.3 లక్షల చెక్కును అందించారు. ఆనంతరం జరిగిన సమావేశంలో భువనేశ్వరి మాట్లాడుతూ, రాష్ట్రంలో వైసీపీ కార్యకర్తలు, నాయకుల ఆగడాలు మితిమీరి పోతున్నాయని, వీటిని అంతమొందించే రోజులు దగ్గరలో ఉన్నాయన్నారు. ప్రతి కార్యకర్త సైనికునిలా పని చేసి టిడిపిని అధికారంలోకి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంఎల్‌సి బుద్ధ నాగ జగదీశ్వ రరావు, మల్లు నాయుడు పాల్గొన్నారు.

రోలుగుంట:నిజం గెలవాలి పర్యటనలో భాగంగా నారా భువనేశ్వరి మండలంలో పర్యటించారు. మాజీ ఎమ్మెల్యే కెఎస్ఎన్ఎస్.రాజు, నాయకులు గుములూరు చంద్రమౌళి, రోలుగుంట ఎంపిటిసి సుర్ల రామకృష్ణ, స్థానిక సర్పంచ్ రొంగలి రమణ తదితరులు స్వాగతం పలికారు. మండలంలోని జెపి.అగ్రహారం, కొవ్వూరు గ్రామాల్లోని యర్రంశెట్టి సత్యనారాయణ, సుర్ల దేముడమ్మల కుటుంబాలను పరామర్శించి ఒక్కొక్క కుటుంబానికి 3లక్షలు చెక్కును పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ బత్తుల తాతయ్యబాబు, మాజీ సుగర్ ఫ్యాక్టరీ చైర్మన్ గునూరు మల్లు నాయుడు, మండల నేతలుకార్యకర్తలు పాల్గొన్నారు.

రాష్ట్రంలో అరాచక పాలన

బుచ్చయ్యపేట: రాష్ట్రంలో జగన్‌రెడ్డి దౌర్జన్యంతో, అరాచక పాలన సాగిస్తున్నారని టిడిపి అధినేత చంద్రబాబు సతీమణి భువనేశ్వరి అన్నారు. చంద్రబాబు అరెస్ట్ నేపథ్యంలో మృతి చెందిన మండలంలోని ఆర్.భీమవరం గ్రామానికి చెందిన బత్తుల అక్కన్నాచారి కుటుంబాన్ని నిజం గెలవాలి కార్యక్రమంలో భాగంగా గురువారం భువనేశ్వరి పరామర్శించారు. బాధిత కుటుంబానికి రూ.3 లక్షలు అందజేశారు. ముందుగా రాజాం జంక్షన్లో మహిళలకు ఆమె అభివాదం చేశారు. టిడిపి జిల్లా అధ్యక్షులు బుద్ధ నాగ జగదీశ్వరరావు, నియోజకవర్గం ఇన్‌ఛార్జి బత్తుల తాతయ్య బాబు, మాజీ ఎమ్మెల్యే కెఎస్ఎన్ఎస్ రాజు, నాయకులు గునూరు మల్లునాయుడు, పివిజి కుమార్, పైలా ప్రసాదరావు, మండల నేతలు పాల్గొన్నారు.

మునగపాక : నిజం గెలవాలి కార్యక్రమంలో భాగంగా నారా భువనేశ్వరి మండలంలోని వాడ్రాపల్లి, గొల్లలపాలెం, గవర్ల అనకాపల్లి గ్రామాలకు వెళ్లి, చంద్రబాబు అరెస్టు సందర్భంగా మృతి చెందిన బాధిత కుటుంబాలను కలిసి పరామర్శించారు. అరబుపాలెం గ్రామంలో బొడ్డేడ నాయుడప్ప కుటుంబం, భార్య చెల్లయమ్మను ఆమె ఓదార్చారు. బాధిత కుటుంబాలకు టిడిపి ఎప్పుడు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో మాజీ ఎంపీ పప్పల చలపతిరావు, టిడిపి ఎలమంచిలి నియోజకవర్గ ఇన్‌ఛార్జి ప్రగడ నాగేశ్వరరావు, నాయకులు దొడ్డి శ్రీనివాసరావు, ఆడారి మంజు, సరగడం యోగి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

భువనేశ్వరిని కలిసిన మాజీ ఎమ్మెల్యే పీలా

కశింకోట : నిజం గెలవాలి కార్యక్రమంలో భాగంగా నర్సీపట్నం నియోజకవర్గానికి వచ్చిన టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరిని అనకాపల్లి మాజీ శాసనసభ్యులు పీలా గోవింద సత్యనారాయణ కలిశారు. ఆయన వెంట టిడిపి నాయకులు నైనంశెట్టి రమణారావు, ఉల్లింగల రమేష్ ఉన్నారు.

కృత్రిమ గర్భధారణపై అవగాహన

ప్రజాశక్తి -కోటవురట్ల:పాడి పశువుల్లో కృత్రిమ గర్భధారణ పట్ల అవగాహన పెంచుకోవాలని పశు సంవర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్ నరసింహులు కోరారు. మండల సమావేశ మందిరంలో సిబ్బందితో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు.ప్రభుత్వం అందజేస్తున్న గడ్డి విత్తనాలు, గడ్డి కోత యంత్రాలు, సబ్సిడీపై అవగాహన ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ సింహాద్రప్పడు, కోటవురట్ల మాకవరపాలెం మండలాల పశు వైద్యులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి ఎపిటిఎఫ్ ధర్నాలు

ప్రజాశక్తి -నక్కపల్లి : సమస్యలు పరిష్కరించాలని గురువారం ఉపాధ్యాయులు తహసీల్దార్ కార్యాలయం వద్ద ఎపిటిఎఫ్ ధర్నా చేపట్టారు. సిపిఎస్ రద్దు చేసి ఓపీఎస్ పునరుద్ధరించాలని, 30 శాతం మధ్యంతర భృతి ప్రకటించాలని, 12వ పిఆర్‌సి, పాత పి.ఆర్.సి బకాయి చెల్లించాలని డిమాండ్ చేశారు. ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు కె.ధర్మారావు, ఉపాధ్యక్షులు శ్రీనివాసరావు, రాష్ట్ర కౌన్సిలర్స్ డి కొండలరావు, గణేష్, ఏపీటీఎఫ్ మండల అధ్యక్షులు వై కృష్ణ, ప్రధాన కార్యదర్శి అప్పలరాజు పాల్గొన్నారు.

నర్సీపట్నం టౌన్:ఉపాధ్యాయ, ఉద్యోగుల, పెన్షనర్ల సమస్యలు పరిష్కారం చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం నర్సీపట్నం ఆర్డీవో కార్యాలయం వద్ద ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహిచారు. ఈ సందర్భంగా ఏపీటిఎఫ్ నాయకులు మాట్లాడుతూ, 12వ పిఆర్‌సిలో భృతి 30 శాతం తక్షణమే చెల్లించాలని, 11వ పిఆర్‌సి బకాయిలు విడతల వారీగా కాకుండా ఏక మొత్తంలో ఒకేసారి చెల్లించాలన్నారు. పెండింగ్‌లో ఉన్న రెండు కొత్త డిఏలు తక్షణమే విడుదల చేయాలన్నారు. రాష్ట్ర అధ్యక్షుడు ఆర్‌వి.దొర, జిల్లా కార్యదర్శి కె.సత్యారావు, జిల్లా ప్రధాన కార్యదర్శులు కె.సత్య నారాయణ, డి.నూకరాజు, డి.శంకరరావు పాల్గొన్నారు.

భీమునిపట్నం : తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఎపిటిఎఫ్ 257 ఆధ్వర్యాన మండలంలోని ఉపాధ్యాయులు బుధవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ ధర్నానుద్దేశించి ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పాకలపాటి రఘువర్మ మాట్లాడుతూ, సిపిఎస్‌ను రద్దుచేయాలని, ఉద్యోగుల పాత బకాయిలను చెల్లించాలని, ఐఆర్ 30 శాతం ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు కరుణాకర్ మాట్లాడుతూ, వివిధ సందర్భాల్లో ఉద్యోగ, ఉపాధ్యాయులపై అక్రమంగా పోలీసులు పెట్టిన కేసులను ఎత్తివేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎపిటిఎఫ్ జిల్లా సబ్ కమిటీ సభ్యులు బి.సూర్యనారాయణ, పి.శ్రీనివాసు, చంద్రకళ, భీమిలి అర్బన్ మండల శాఖ ప్రతినిధులు ఆర్.కోటి, కె.సన్యాసినాయుడు తదితరులు పాల్గొన్నారు. అనంతరం తహసీల్దార్ టి.గోవింద్‌కు వినతి పత్రం అందజేశారు.

తాచేరు వంతెన నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి - మాడుగుల: తాచేరునదిపై వంతెన ఎట్టకేలకు నిర్మాణానికీ నోచుకోనుంది. మాడుగులలో గురువారం రూ.3.40 కోట్ల పీఎం జిఎస్‌వై నిధులతో మాడుగుల నుండి సాగరం కాలనీ దారిలో వంతెన నిర్మాణానికి ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు శంఖుస్థాపన చేశారు. ఈ వంతెన నిర్మాణంతో 20 గ్రామల ప్రజలకు రాకపోకలకు సౌకర్యం కలుగుతుందన్నారు.పనులు త్వరితగతిన పూర్తి చేయాలని గుత్తేదారుడికి సూచించారు.మాడుగుల గ్రామంలో జల జీవన మిషన్ కుళాయిలు,రైతు భరోసా కేంద్రాన్ని ప్రారంభించారు. సాగరం గ్రామంలో సీసీ రోడ్లను ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ వెంకట రాజారాం, మండల పార్టీ అధ్యక్షులు రామ ధర్మాజ, నాయకులు పాల్గొన్నారు.

కల్యాణపులోవ ఉత్సవాలను జయప్రదం చేయాలి

ప్రజాశక్తి -కొత్తకోట : కల్యాణపులోవ తిరునాళ్లను అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని చోడవరం ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ కోరారు. గురువారం రావికమతం మండల పరిషత్ సమావేశ మందిరంలో అధికారులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, కల్యాణపులోవ తిరునాళ్ళ ఈనెల 8,9,10 తేదీలలో జరగనున్నందున ఉత్సవాలల్లో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు.ట్రాఫిక్ కి ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని సీఐ అప్పలనాయుడును ఆదేశించారు.జలాశయం, ఆలయం వద్ద ఏర్పాట్లు ముమ్మరం చేయాలని సూచించారు. స్నాన ఘాట్లు వద్ద గజ ఈతగాళ్ళను ఏర్పాటు చేయాలన్నారు.జలాశయం పరిసరాల్లో 108 వాహనాలు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సిఐ అప్పలనాయుడు, ఎస్ఐ లక్ష్మణ రావు, చీమలపాడు సర్పంచ్ గంగరాజు పాల్గొన్నారు.

సచివాలయాలతో ప్రజల ముంగిటకు సేవలు

ప్రజాశక్తి -నక్కపల్లి : సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజల ముంగిటకు అనేక సేవలు అందించడం జరుగుతుందని ఎమ్మెల్యే గొల్ల బాబురావు తెలిపారు. మండలంలోని చినతీనార్ల గ్రామంలో నూతనంగా నిర్మించిన సచివాలయ భవనం, రైతు భరోసా కేంద్రాన్ని గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలనలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో రాజాం ఎమ్మెల్యే, నియోజకవర్గ సమన్వయకర్త కంబాల జోగులు, సర్పంచ్ ముసలయ్య, ఎంపీపీ రత్నం, జెడ్పిటిసి సభ్యురాలు కాసులమ్మ, వైస్ ఎంపీపీ లు నానాజీ, ఈశ్వరరావు, మాజీ ఎంపీపీ బొల్లం బాబ్జి పాల్గొన్నారు .